**'బ్రేక్ అవుట్' (ఈటీవీ విన్) మూవీ రివ్యూ**

బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్ నటుడిగా తనని తాను నిరూపించుకునే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. ఆయన ప్రధానమైన పాత్రగా రూపొందిన సినిమానే 'బ్రేక్ అవుట్'. సుబ్బు చెరుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా, రెండేళ్ల తరువాత ఓటీటీలోకి వచ్చింది. మిస్టరీ అండ్ సర్వైవల్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సినిమా, ఈ రోజు నుంచే 'ఈటీవీ విన్'లో స్ట్రీమింగ్ అవుతోంది. కథేమిటనేది ఇప్పుడు చూద్దాం.



# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


**తిరుమల లడ్డూని రాజకీయం చేశారు**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తనదైన శైలిలో స్పందించారు. తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని... మృతి చెందిన కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.


సూర్యాపేట | శుక్రవారం | 10-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 330 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## సీఎం రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దు

- ఈ నెల 14న ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్ రెడ్డి
- 14, 15, 16 తేదీల్లో దేశ రాజధానిలో సీఎం పర్యటన
- 17 నుంచి సింగపూర్, 19 నుంచి దావోస్‌లో పర్యటన

హైదరాబాద్,జనవరి9,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దైంది. ఈ నెల 14న ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మూడు రోజులు కొనసాగనుంది. ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఆయన దేశ రాజధానిలో పర్యటిస్తున్నారు. 15న ఢిల్లీలో జరిగే ఏఐసీసీ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరవుతున్నారు.అయితే, ఈ నెల 17న ఆయన ఢిల్లీ నుంచి నేరుగా సింగపూర్ వెళ్లనున్నారు. ఆయన రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఆ తర్వాత 19న సింగపూర్ నుంచి దావోస్ వెళ్లనున్నారు. 23వ తేదీ వరకు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

## వంద కేసులు పెట్టినా
# ఎదుర్కోవడానికి సిద్ధమే...



### ముగిసిన ఏసీబీ విచారణ... ఇది ఒక చెత్త కేసు :కేటీఆర్

- ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ పై ఆరోపణలు

- దాదాపు ఆరున్నర గంటల పాటు విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్
- కొత్త ప్రశ్నలేమీ అడగలేదని వెల్లడి
- ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని స్పష్టీకరణ- కేటీఆర్

హైదరాబాద్,జనవరి9,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ నేడు ఏసీబీ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. ఏసీబీ అధికారులు దాదాపు ఆరున్నర గంటల పాటు కేటీఆర్ ను ప్రశ్నించారు.

కేటీఆర్ పై విచారణను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణ సందర్భంగా, కేటీఆర్ ను ఏసీబీ డీఎస్పీ మాజిద్ ఖాన్ ప్రశ్నించారు. విచారణ అనంతరం ఏసీబీ కార్యాలయం నుంచి బయటికి వచ్చిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని వెల్లడించారు. ఏసీబీ అధికారులకు విచారణలో సహకరించానని తెలిపారు. ఇది ఒక చెత్త కేసు అని, రాజకీయ కక్షపూరిత కేసు అని విచారణ అధికారులకు చెప్పానని వెల్లడించారు. ఇటువంటి అసంబద్ధమైన కేసులో ఎందుకు విచారణ జరుపుతున్నారని అడిగానని కేటీఆర్ వివరించారు. ఏసీబీ అధికారులు కొత్త ప్రశ్నలేమీ అడగలేదని, వారడిగిన ప్రశ్నలకు నాకున్న అవగాహన మేరకు జవాబులు ఇచ్చాను అని తెలిపారు. మళ్లీ ఎప్పుడు పిలిచినా, ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తానని చెప్పానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలపై కేటీఆర్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏసీబీతో పాటు ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది.



## బాలీవుడ్ నిర్మాత, జర్నలిస్ట్ ప్రీతిష్ నంది మృతి

- గుండెపోటుతో మృతి చెందిన ప్రీతిష్ నంది
- ఆయన వయసు 73 సంవత్సరాలు
- ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను నిర్మించిన ప్రీతిష్

జనవరి9,(నిజం చెపుతాం) సినీ పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, రచయిత ప్రీతిష్ నంది గురువారం కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. దక్షిణ ముంబైలోని తన ఇంటిలో ఆయన గుండెపోటులో తుదిశ్వాస విడిచారు. ప్రీతిష్ నంది మృతి చెందిన విషయాన్ని ఆయన స్నేహితుడు, బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కూడా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. తన ప్రియమైన మిత్రుడు ప్రీతిష్ నంది మరణ వార్తను తెలుసుకొని తీవ్ర ఆవేదనకు గురయ్యానని అనుపమ్ ఖేర్ అన్నారు. ప్రీతిష్ నంది ఒక అద్భుతమైన కవి, రచయిత, ఫిలిం మేకర్, జర్నలిస్ట్ అని కొనియాడారు.



## ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

- సుక్మా, బీజాపూర్ జిల్లాల అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- ఇవాళ ఉదయం మొదలైన ఎన్‌కౌంటర్
- ఇంకా కొనసాగుతోందని అధికారుల వెల్లడి

ఛత్తీస్‌గడ్,జనవరి9,(నిజం చెపుతాం) ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య గురువారం మరో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరుగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మూడు దళాల భద్రతా సిబ్బందితో కూడిన ఒక జాయింట్ టీమ్ యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపడుతోందని, ఈ క్రమంలో గురువారం ఉదయం కాల్పులు మొదలయ్యాయని తెలిపారు.

➤ మిగతా 2వ పేజిలో..

## తిరుపతి తొక్కిసలాట బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

- తిరుపతిలో విషాదం
- టోకెన్ జారీ కేంద్రాల వద్ద ఆరుగురి మృతి
- క్షతగాత్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబు



తిరుపతి,జనవరి9,(నిజం చెపుతాం) తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా, 40 మంది వరకు భక్తులు గాయపడడం తెలిసిందే. క్షతగాత్రులకు తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇవాళ తిరుపతి వచ్చిన సీఎం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రికి వద్దకు చేరుకుని, అక్కడ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారిని అడిగి తొక్కిసలాట వివరాలు తెలుసుకున్నారు. గాయాలతో బాధపడుతున్న ఆ భక్తులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. భక్తులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితులకు అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం...

తిరుపతి,జనవరి9,(నిజం చెపుతాం తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. నేడు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై నిప్పులు చెరిగారు. ఘటన స్థలిని స్వయంగా పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో క్షతగాత్రులను ఓదార్చారు. ఈ ఘటనలో ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసిన చంద్రబాబు... మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

## బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట

- సంక్రాంతి పండుగకు సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...

- విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు
- హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి ఏపీకి వస్తున్న ప్రజలు
- విజయవాడలో బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ
- హైదరాబాద్ నుంచి విజయవాడకు భారీగా తరలివస్తున్న ప్రజలు



హైదరాబాద్,జనవరి9,(నిజం చెపుతాం) తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెలుగు వారు కుటుంబాలతో సొంతూళ్లకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో, ఏపీలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విజయవాడలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. నగరంలోని నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో విపరీతమైన రద్దీ నెలకొంది. ముఖ్యంగా, హైదరాబాద్ నుంచి విజయవాడకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కోస్తా జిల్లాలకు, ఉత్తరాంధ్రకు వెళ్లేవారు ఎక్కువమంది ఉండడంతో అధికారులు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు 114 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు.ఈ ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని అధికారులు తెలిపారు. అటు, ప్రయాణికుల తాకిడితో రైల్వే శాఖ కూడా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది.

## మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

- సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన మోహన్ బాబు
- తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు
- అప్పటి వరకు మోహన్ బాబుపై చర్యలు తీసుకోవద్దంటూ ఉత్తర్వులు



2

## ప్రతి రైతుకు రైతు భరోసా..

### - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి
- ప్రతి ఎకరాకు రూ 12 వేల రైతు భరోసా
- అధైర్యం వద్దు అందరికీ రుణమాఫీ చేస్తాం

3



## లండన్ వెళ్లేందుకు జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

- ఈ నెల 11 నుంచి 30 వరకు లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి

అమరావతి,జనవరి9,(నిజం చెపుతాం) వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటనకు అడ్డంకులు తొలగిపోయాయి. ఆయన లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతించింది. ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు లండన్ కు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



జగన్ కుమార్తెలు లండన్ లో చదువుకుంటున్న సంగతి తెలిసిందే. తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం లండన్ వెళ్లేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును జగన్ కోరారు. ఆయన విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన కోర్టు 20 రోజుల పాటు లండన్ వెళ్లేందుకు అనుమతించింది.

# తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం...



**మొదటిపేజీ తరువాయి..**

ఈ సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించిన చంద్రబాబు... కీలక నిర్ణయాలు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున టీటీడీ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. ఆరుగురు మృతుల కుటుంబాల్లో ఒకరికి చొప్పున కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్యం మెరుగయ్యే వరకు వైద్య ఖర్చులు భరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గాయపడిన మరో 33 మందికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడిన 35 మందికి తిరుమలలో శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షతగాత్రులను వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. తిరుపతిలో టికెట్లు ఇవ్వడం గతంలో లేని సంప్రదాయం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భక్తులు తిరుమలలో క్యూలైన్లలో ఉంటే దైవ చింతనలో గడుపుతారని వివరించారు. వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజులకు పెంచారని, ఎందుకు పెంచారో తెలియదని అన్నారు. ఏదేమైనా, మొదటి నుంచి ఉన్న సంప్రదాయాలు మార్చడం మంచిదికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని అభిలషించారు. రాష్ట్రంలోని ఏ ఆలయంలోనూ అపచారం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తిరుమల వెంకటేశ్వరస్వామి అంటే ప్రజల్లో భక్తి రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పవిత్ర పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకోవాలన్న భావన ప్రజల్లో అంతకంతకు పెరుగుతోందని తెలిపారు. పవిత్ర దినాల్లో దర్శనాలు సాఫీగా చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని చంద్రబాబు స్పష్టం చేశారు.గత నాలుగైదేళ్లుగా జరిగిన విషయాలన్నింటినీ ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నామని... ప్రసాదాలు, అన్నదానం, కాటేజీలు... ఇలా అనేక అంశాలను సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పరంగా, అధికారుల పరంగా సామర్థ్యాలు పెంచుకోవాల్సి వస్తే, పెంచుకుంటామని అన్నారు. ఈవో శ్యామలరావుకో, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికో దీన్ని ఆపాదించలేమని, వాళ్లు ఎగ్జిక్యూటివ్ లుగా, ఈయన చైర్మన్ గా వచ్చారు అని వివరించారు. వాళ్లు వేరే వ్యవస్థల నుంచి ఇక్కడికొచ్చారని, వాళ్లు ఇంతకుముందు ఇలాంటి జాబ్ లు చేయలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే టీటీడీకి విభిన్నమైన కోణాలు ఉన్నాయని... ప్రజల మనోభావాలు, ఇతర సెంటిమెంట్లు ఉన్నాయని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

**మొదటిపేజీ తరువాయి.**

డీఆర్‌ఎస్ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ చేపట్టారని వివరించారు. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, తదుపరి సమాచారం అందాల్సి ఉందని అధికారి పేర్కొన్నారు.కాగా, నవంబర్ నెల నుంచి ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. నక్సల్స్‌కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అయితే, ఈ ఎన్‌కౌంటర్లకు ప్రతీకారంగా మావోయిస్టులు ఇటీవల భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న ఓ వాహనాన్ని ఐఈడీతో పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 2026 నాటికి నక్సల్స్ రహిత్ దేశాన్ని ఆవిష్కరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతినబూనింది. ఈ క్రమంలో యాంటీ నక్సలైట్ ఆపరేషన్లు విస్తృతంగా జరుగుతున్నాయి.

# మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

**- జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్ బాబుకు ముందస్తు బెయిల్ నిరాకరించిన టీజీ హైకోర్టు**

**- మోహన్ బాబు తరపున వాదనలు వినిపించిన ముకుల్ రోహత్గి**

**మొదటిపేజీ తరువాయి.**

కుటుంబ గొడవలతో సినీ నటుడు మోహన్ బాబు ఫ్యామిలీ వార్తల్లో ప్రముఖంగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ గొడవలను కవరేజ్ చేసేందుకు హైదరాబాద్ లోని జల్ పల్లిలో ఉన్న మోహన్ బాబు ఇంటికి మీడియా ప్రతినిధులు వెళ్లినప్పుడు... ఒక రిపోర్టర్ పై మోహన్ బాబు మైక్ తో దాడి చేశారు. ఈ దాడిలో సదరు రిపోర్టర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదయింది. ఈ కేసుకు సంబంధించి మోహన్ బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు మూడు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. అప్పటి వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టులో మోహన్ బాబుకు స్వల్ప ఊరట లభించినట్టయింది. మరోవైపు, వాదనల సందర్భంగా మోహన్ బాబు తరపున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ... కుమారుడితో గొడవ నేపథ్యంలో దాడి ఘటన జరిగిందని చెప్పారు. కావాలని ఆ పని మోహన్ బాబు చేయలేదని తెలిపారు. జరిగిన దానికి సదరు జర్నలిస్టుకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణలు చెప్పారని... పరిహారం చెల్లించేందుకు కూడా ఆయన సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మోహన్ బాబు ఇంటి ఆవరణలో మీడియా ప్రతినిధులు ట్రెస్ పాస్ చేశారని తెలిపారు. దీనికి సమాధానంగా సుప్రీంకోర్టు స్పందిస్తూ... ఇంట్లోకి వచ్చినంత మాత్రాన జర్నలిస్టుపై దాడి చేస్తారా? అని ప్రశ్నించింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ఉద్యోగులను ప్రక్షాళన చేయాలి

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో సరైన మందులు,ల్యాబ్ అన్ని రకాల పరీక్షలను చేసే విధంగా ఏర్పాటు చేయాలి**

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 09(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో 24 గంటల అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ...గత పది సంవత్సరాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు సరైన వైద్యం అందలేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో సరైన మందులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రభుత్వం మారి సంవత్సరం గడుస్తున్నా ప్రాథమిక కేంద్రాలలో ఇదే వైఖరి కొనసాగడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ మందులు లేక పోవడం వల్ల ప్రైవేట్ మెడికల్ లో కొనాల్సిన దుస్థితి నెలకొంది అని అన్నారు. ఒక పక్క అనేకమైన విష జ్వరాలు, కరోనా లాంటి ప్రమాదకరమైన వైరస్ లు పుట్టుకొస్తున్న పరిస్థితులల్లో సరైన ఆధునాతనమైన యంత్రాలు లేకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందవలసి వస్తుందని అన్నారు. వెంటనే మేజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డయాగ్నోస్టిక్ సెంటర్ లను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సిబ్బంది కూడా సమయ పాలన లేకుండా ఇష్ట రీతిలో హాజరవుతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మేజర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందిని ప్రక్షాళన చేయాలని ఈ



సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నయీమ్,సుద్దాల సాయికుమార్,ఎండి షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి ఆలయంలో నేటి నుంచి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**- శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు**

**- స్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి మురళీకృష్ణ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 09(నిజం చెపుతాం)స్వర్ణగిరి దేవాలయంలో నేటి నుండి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి మురళీకృష్ణ తెలిపారు. గురువారం స్వర్ణగిరి దేవాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నేటి నుండి 19వ తేది వరకు 10 రోజుల పాటు ముక్కోటి ఏకాదశి ఉత్సవ పూజలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తుల రద్దీ రీత్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్, లైటింగ్,క్యూ లైన్లు, తాగునీరు,టాయిలెట్స్, ఆన్లైన్ బుకింగ్స్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.టైం స్లాట్స్ ద్వారా ఆన్లైన్లో బుక్



చేసుకున్న వారు ఆలయానికి వచ్చి వేచి ఉండే అవసరం లేదని వారికి స్లాట్ లో ఇచ్చిన టైం ప్రకారం వచ్చి దర్శనం చేసుకోవాలన్నారు. పది రోజుల పాటు స్వామి వారు దశావతారాలలో అలంకృతుడై భక్తులకు దర్శనమిస్తారని. దర్శనానికి వచ్చిన ప్రతి భక్తునికి మహా ప్రసాదం, అన్న ప్రసాద



కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు సంయమనం పాటించి దర్శనం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గోపికృష్ణ,స్వర్ణగిరి దేవాలయ పిఆర్ఓ సాయిబాబా,ప్రధాన అర్చకులు,దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పెంపకంలో తల్లిదండ్రులదే ప్రధాన బాధ్యత

**- సైకాలజిస్ట్ వర్ధని కొణిదెన**

మిర్యాలగూడ జనవరి 9 (నిజం చెపుతాం న్యూస్)పట్టణంలోని కృష్ణకాలనీలో సేజ్ గీతాంజలి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జె.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో ప్రముఖ చిన్నపిల్లల సైకాలజిస్ట్ వర్ధని కొణిదెన మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లిదండ్రులదే గురుతర బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకం. పిల్లలు ఒత్తిడిని జయించి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలంటే తల్లిదండ్రులు వారిపై ఒత్తిడి కలిగించకుండా సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలి" అని సూచించారు.కార్యక్రమంలో పిల్లలు మంచి ఆలోచనలతో ఎదగడానికి అవసరమైన అనుకూల ఇంటి వాతావరణం, పరీక్షల సమయంలో ఒత్తిడి ఎలా తగ్గించుకోవాలి, పదోతరగతి,



ఇంటర్ విద్యార్థులకు ఉన్నత ఫలితాలు సాధించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎలా ఉండాలి వంటి అంశాలపై వర్ధని విస్తృతంగా వివరించారు.కార్యక్రమంలో పాఠశాల



కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాధారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వర్క్‌షాప్‌ను ప్రశంసించారు.

# ఎస్ ఎన్ పి ఎల్-4 క్రికెట్ టోర్నమెంట్ లో భారీ విజయం సాధించిన పద్మశాలి యువసేన

సంస్థాన్ నారాయణపురం జనవరి09,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో పద్మశాలి యువసేన సింగం కృష్ణ ఆధ్వర్యంలో భారీ విజయాన్ని సాధించింది.ఈ మ్యాచ్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బోయ శ్రీరామ్ కు మాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు. ఈ అవార్డును కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి చేతులమీదుగా బహుకరించారు.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు ముద్దంగుల నరసింహ్మ,ఉప్పల లింగస్వామి,ఉప్పల నాగరాజు,కి పద్మశాలి యువసేన సింగం కృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొండ నవీన్,రాపర్తి కరుణాకర్ గౌడ్,మందుగుల బాలకృష్ణ,రాచకొండ రమేష్,పాశం రాములు, గునిగంటి రాజు,గర్దాస్ రాఘవేంద్ర,వంగరి రఘు,దోర్నాల అంజయ్య,కర్నాటి నవీన్,దోర్నాల శివ స్వామి,సంగిశెట్టి నరేష్,సోలాపురం సందీప్,దువ్వ



రాఘవేంద్ర,గంజి ప్రవీణ్,గంజి రాజేష్, సముద్రం శీను,ఏలే నరసింహ్మ,క్రీడాకారులు,గ్రామ ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఫాతిమా షేఖ్



ఆలేరు జనవరి 9 (నిజం చెపుతాం) రెండు శతాబ్దాల క్రితమే బడుగుల కు విద్యాబుద్ధులు నేర్పి,వారి జీవితాల్లో వెలుగులు నింపిన తొలి తరం విద్యా దేవత ఫాతిమా షేఖ్ అని,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లా లో ఫాతిమా షేఖ్ 194 వ జయంతినీ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిభా పులే సావిత్రి లతో కలిసి,మహిళలకు,దళితులకు విద్యా బుద్ధులు నేర్పించిన తొలి తరం పంతులమ్మ అన్నారు.1831 లో జన్మించిన ఆమె ఉన్నత చదువులు చదివి,ముంబై,పూణే లో తన అన్న ఉస్మాన్ షేఖ్ తో కలిసి పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు.ఆనాటి సమాజంలో పెనుభూతంగా మారినా,సతి సహగమనం,బాల్య వివాహాలు,మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త ఆమె అని అన్నారు.ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమె త్యాగ నిరతిని గుర్తించి,ఆమె జయంతి వేడుకలను అధికారికంగా జరిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు,మామిడాల భిక్షపతి,ఎండి.సలీం,మొరిగాడి మహేష్,ఎం.ఏ.ఇక్బాల్,షబ్బీర్,అడ్వయ్య,ఆనంద్ కుమార్,ఫకృద్దీన్,అలీమొద్దీన్, గౌస్,జమాల్,పరశు రాములు,వెంకటేష్,సిద్దులు,సాయి ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

వలిగొండ జనవరి 9 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని స్కిడ్ స్వచ్ఛంద సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు హెచ్ఐవి, ఎయిడ్స్ పైన వలిగొండ కేంద్రంలోని ఎస్ఎంఎల్ఎన్ఎస్ కార్ యూనియన్ డ్రైవర్లకు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు చేయడంతో పాటుగా హెచ్ఐవి, ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో స్కీడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, ఓ ఆర్ డబ్ల్యు చామంతి, గొర్ర సంతోష మరియు యూనియన్ అధ్యక్షులు కొక్కల సత్తయ్య, గుండు వెంకటేష్, గంగారం రమేష్, కూర వెంకటేష్, మైలారం నర్సింహ, ఎండి ముబిన్, తోట రాములు, కనకబోయిన రఘుపతి, మైసోళ్ల వెంకటేశం, జెట్ట సత్యం, పబ్బు నాని, కొమ్మగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ విస్తరణకు బీసీ సంఘం వినతి



మిర్యాలగూడ, జనవరి 9(నిజం చెపుతాం న్యూస్ )మిర్యాలగూడ పట్టణం జనాభా విస్తరణను దృష్టిలో ఉంచుకుని, ఆర్టీసీ బస్టాండ్ ను విస్తరించాలి అని బీసీ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈరోజు మిర్యాలగూడ బస్టాండ్ లో ఆర్టీసీ డీఎం రామ్మోహన్ రెడ్డికి బీసీ సంఘం తరఫున చేగొండి మురళి యాదవ్ వినతి పత్రం అందజేశారు.విషయాన్ని వివరించిన నాయకులు, "మిర్యాలగూడ జనాభా 50 వేలుగా ఉన్నప్పుడు నిర్మించిన బస్టాండ్ ఇప్పటికీ అదే స్థితిలో ఉంది. ప్రస్తుతం జనాభా ఆరు లక్షలకు పెరిగినప్పటికీ బస్టాండ్ కుదించిన రోడ్లు, కూరగాయల మార్కెట్, బట్టల షాపులు వంటి వ్యాపారాలు కూడా ఇక్కడే ఉండటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి" అన్నారు.వాసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, మిర్యాలగూడ డిపోను చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాల్లో నిర్మించి, సూర్యాపేటలోని హైటెక్ బస్టాండ్ మాదిరిగా ఆధునికంగా తీర్చిదిద్దాలని కోరారు. హైదరాబాద్ వెళ్లే మహిళల కోసం ఉచిత ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రతి గంటకు అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ సంఘం నాయకులు సత్య ప్రకాష్ నాయుడు, యువజన నాయకులు సురేష్ యాదవ్, సత్య, నారాయణ, ఆశిష్, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26వ తేదీ నుంచి ప్రతి రైతుకు రైతు భరోసా



**మొదటిపేజీ తరువాయి..**

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 (నిజం చెపుతాం)విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి.ఆరు నెలల్లో వనపర్తి నియోజకవర్గానికి రూ 70 కోట్ల అభివృద్ధి పనుల మంజూరు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ 12 వేల రైతు భరోసా.భూమిలేని నిరుపేదలకు సైతం రైతు భరోసా.అధైర్యం వద్దు అందరికీ రుణమాఫీ చేస్తాం.విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభం శంకుస్థాపన అనంతరం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే అవసరం ఉన్న ప్రతి చోట విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటును చేస్తుందని, ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అభ్యర్థన మేరకు రూ. 70 కోట్ల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవీ ఉపకేంద్రంతోపాటు గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించిన ఆయన పలు గ్రామాలకు నూతనంగా మంజూరైన మరో 7 విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలకు వర్చువల్ విధానంలో వనపర్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గార్లతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు.అనంతరం పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మొదటగా బుధవారం పుట్టినరోజు జరుపుకున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి వారు కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను.పరిష్కరించేందుకు ఇప్పటికే 45 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ప్రస్తుతం మరో ఏడు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మించేందుకు 23 కోట్ల రూపాయలకు మంజూరు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.గత టిఆర్ఎస్ టిఆర్ఎస్ పాలనలో ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసేందుకు లక్షల్లో లంచాలు తీసుకునేవారని నేడు అలాంటి వాటికి తావు లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమను ఏర్పాటు చేయలేదని విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సైతం మొట్టమొదటిసారిగా %+ూ% ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన జ్ఞాపకం చేశారు.పదేళ్ల కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయని నాయకులు నేడు రుణమాఫీ గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు.నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకు సైతం 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందివ్వనుందన్నారు.రానున్న కాలంలో ప్రతి ఎకరాకు సంపూర్ణంగా సాగునీటిపారుదల చేస్తామని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా క్రికెట్ కిట్లు అందజేత

**- .అందజేసిన మాజీ ఎంపీపీ దిలీప్ రెడ్డి**



నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, జనవరి 9 తిరుమలగిరి (సాగర్) మండలం( నిజం న్యూస్ :- )నాయకునితండా ముని నాయక్ అడగ్గానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాయక్,క్రీడాకారులు తులసీరాం,మోతిలాల్,రాగ్య, దత్తా,రాజేష్,బాబు,రంగా మరియు నాయకుని తండా యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా బంటు గిరి

**%-% బీసీ నాయకుల శుభాకాంక్షలు**



మిర్యాలగూడ, జనవరి 9(నిజం చెపుతా%శీ% న్యూస్) మిర్యాలగూడ 1 టౌన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడిగా బంటు గిరి ముదిరాజ్ నియమితులైన సందర్భంగా స్థానిక బీసీ నాయకులు, శ్రేయోభిలాషులు ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బంటు గిరి ముదిరాజ్ గారి సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.బీసీల ముద్దుబిడ్డగా పేరొందిన గిరి ముదిరాజ్ నియామకంతో పట్టణ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిత్రులు లింగం గౌడ్, సిద్ధం రాజు ముదిరాజ్, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ (బాబాయి) ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఇది తెలిసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు కూడా బంటు గిరి ముదిరాజ్ కు అభినందనలు తెలిపారు. బీసీ సంక్షేమానికి బలమైన పునాది వేస్తూ పార్టీకి అత్యుత్తమ సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

# ఎస్ ఎన్ పి ఎల్-4 క్రికెట్ టోర్నమెంట్ లో భారీ విజయం సాధించిన నరేంద్రపురం పోలీస్ టీం



సంస్థాన్ నారాయణపురం,జనవరి 9,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో నారాయణపురం పోలీస్ టీం ఎస్సై జగన్ ఆధ్వర్యంలో భారీ విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ ద మ్యాచ్ ఎస్ఎన్ గౌడ్,వీరికి టోర్నమెంట్ నిర్వాహకులు ముద్దంగుల నరసింహ్మ,ఉప్పల లింగస్వామి,చేతుల మీదుగా మాన్ ఆఫ్ ద మ్యాచ్ షీల్డ్ అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,ఉప్పల నాగరాజు,పత్రిక విలేకరులు కొండా శ్రీకాంత్, కృష్ణ కుమార్,పాశం రాములు,ప్రసాద్, క్రీడాకారులు,తదితరులు,పాల్గొన్నారు

# బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సుర్వి రాజుగౌడ్




సంస్థాన్ నారాయణపురం జనవరి 9,(నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా క్రియాశీల సభ్యులు,బూత్ అధ్యక్షులందరి అభిప్రాయాలు స్వీకరించి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షునిగా అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్ ని,జిల్లా కౌన్సిల్ సభ్యునిగా చిమిర్యాల గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయనీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సంహరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారికి,నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ కి,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ కి,ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ కి,జిల్లా నాయకులు భాస్కర నర్సింహా గారికి,వంగరి రఘు కి,జక్కర్తి బిక్షం కి,సంగిశెట్టి లక్ష్మీనారాయణ కి, నందగిరి జగత్ కుమార్ గౌడ్ కి, వివిధ మోర్చాల నాయకులకు,పార్టీ సీనియర్ నాయకులకు,మండల అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా జరిగినటువంటి అభిప్రాయ సేకరణలో తనకు మద్దతుగా నిలిచి అఖండ మెజారిటీనిచ్చిన పార్టీ క్రియాశీల సభ్యులకు,బూత్ అధ్యక్షులకు కార్యకర్తలందరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంస్థాన్ నారాయణపురం మండలం లోని 31 గ్రామాలలోని కార్యకర్తలందరిని కలుపుకొని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# రైతు భరోసా ప్రచారం రూ.15 వేలు అమలు చేస్తామంటుంది రూ. 12 వేలు... బీజేపీ



రాజపేట,జనవరి9(నిజంచెపుతాం) తెలంగాణ కాంగ్రెస్ పాలనలో అన్ని కోతలు,ఎగవేతలేనంటూ రాజాపేట మండల బీజేపీ కిసాన్ మోర్చా నేతలు మండిపడ్డారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి గత 13 నెలలుగా రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం తాసిల్దార్ దామోదర్ యాదవ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు వెంటనే అందించాలని, భూమిలేని నిరుపేద రైతులకు ఎకరానికి రూ.12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు జెన్న సిద్ధులు, సాధనబోయిన శంకర్,దాచేపల్లి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు చంద్రం,చిగుళ్ల బీరయ్య,మార్క శివ,సంపత్, శ్రీహరి, సిద్దేశ్వర్,రమేష్,అంకతి శ్రీను, నరేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో వరుసగా నాలుగు ఇండ్లలో దొంగల హల్ చల్



మునుగోడు జనవరి 09 (నిజం న్యూస్):- మునుగోడు మండల పరిధిలోని దొంగలు అడలెత్తించారు తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ వరుసగా దొంగతనాలకు పాల్పడ్డారు. మునుగోడు మరియు వడ్డెరిగూడెం గ్రామలలో నిన్న బుధవారం రోజు రాత్రి సమయములో గుర్తు తెలియని దొంగలు నాలుగు ఇండ్లలో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి అట్టి ఇండ్లల్లో ఉన్న బంగారం మరియు వెండి ఆభరణాలను, ఒక ద్విచక్ర వాహనం మరియు కొంత నగధు ను దొంగిలించుకొని పోయినారు. ఇట్టి విషయములో పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోధు చేసి, వెంటనే నేరం జరిగిన స్థలమునకు క్లూస్ టీమ్, డాగ్ స్కాడ్ మరియు ఫింగర్ ప్రింట్ వారిని పిలిపించి పరిశీలించడం జరిగింది. ఇట్టి విషయములో డిఎస్పి నల్గొండ గారి అద్వర్యములో పోలీసు వారి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరస్తుల కోసం గాలిస్తున్నామని ఎస్సై ఇరుగు రవి తెలిపారు...


# ఫాతిమా షేక్ జయంతి



**- వివక్షకు గురైన వర్గాల కోసం పాటుపడిన మహిళ ఫాతిమా షేక్ -జాజుల లింగం గౌడ్**

మిర్యాలగూడ జనవరి 9(నిజం చెపుతాం న్యూస్)వివక్షకు గురైన ప్రజల కోసం పాటుపడిన ఫాతిమా షేక్ 194వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నివాళు లర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి, దేశంలో మహిళా విద్య కోసం కృషి చేసిన మొదటి మహిళలలో ఒకరని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సోదరుని సహాయంతో ఫాతిమా విద్యను అభ్యసించి అణగారిన వర్గాల విద్య కోసం విశేష కృషి చేశారన్నారు. జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, వివక్ష, అన్యాయానికి అణచివేతకు గురైన వర్గాల కోసం ఆమె అహర్నిశలు పాటుపడ్డారని గుర్తుచేశారు. మతచాందసవాదుల అడ్డంకులు ఎదురైనా ఆమె తడబడకుండా విద్యాబోధన కోసం చేసిన కృషి అసాధారణమని అన్నారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, సతీష్, కట్టా అరుణ, సత్యనారాయణ రెడ్డి, సంధ్యరాణి, మాధవి, జ్యోత్స్న, జడ శ్రీనివాస్, శ్రీదేవి, స్రవంతి, కీర్తి, సంజన, అనిత, గాయత్రి, విజ్ఞత, రేణుక, వెన్నెల, అఖిల, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి,మందకృష్ణ మాదిగ ఆశీస్సులు తీసుకున్న: ఇంజ మహేష్



రాజాపేట,జనవరి9(నిజంచెపుతాం) రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి .ఇంజ మహేష్ మాదిగ జన్మదినం సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ సందర్భంగా వారు మహేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి సురేష్, పల్లెపాటి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి...

**- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 (నిజం చెపుతాం)రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో పాటు మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తాం.పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నాం.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం.వనపర్తి జిల్లాలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రెండు విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభిచుకోవడంతో పాటు 7 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క.గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో పర్యటించి సుమారు రూ. 23.30 కోట్ల నిధులతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవంతో పాటు మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో రూ. 2.06 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం , గోపాల్పేట మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో రూ.1.96 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు.అనంతరం వనపర్తి పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వనపర్తి మండలానికి చెందిన కాశీంనగర్, నాగవరం, మెట్టుపల్లి, చిననగుంట పల్లి, పెద్దమందడి మండలానికి సంబంధించిన పామిరెడ్డిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, శ్రీరంగాపురం మండలానికి సంబంధించిన నగరాల ఉప విద్యుత్ కేంద్రాలను శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న 50 మంది రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు.అనంతరం వనపర్తి జిల్లా ఐడిఓసి పైన పునరుద్ధరణీయ విద్యుత్ శక్తిని సృష్టించేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను



యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని అదేవిధంగా మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామని తెలియజేశారు. ఇందుకు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని దుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో నేడు రెండు విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించడంతోపాటు మరో ఏడూ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటింకార్యక్రమాలకి ఇప్పటికీ రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రతి వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 26 నుండి అర్హులైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు రైతు భరోసాగా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని జనవరి 26 నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా రుణమాఫీ



కానివారు ఉంటే వారికి సైతం రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివర్లో జిల్లాలో భారీ రుణ మేలా, భారీ జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల నివారణకు రూ. 40 కోట్లు మంజూరు చేశారని నేడు మరో 24 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 14 సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటిని స్వంత భవనాలు నిర్మించుకునేందుకు రూ. 92 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెబ్బేరు లో ఒక సబ్ స్టేషన్, 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రం, ఘనపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీ ని గ్రెడ్ 3 నుండి గ్రేడ్ 2 కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రూ. 78 వేల కోట్లు ఖర్చించేసిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 (నిజం చెపుతాం) వనపర్తి నియోజకవర్గం లోని పలు గ్రామాలకు నూతనంగా మంజూరైన 33/11%ఎజ% విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణాలకు సంబంధించి వర్చువల్ విధానంలో వనపర్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద శంకుస్థాపనలు చేసిన,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి గారు వనపర్తి శాసనసభ్యులు,తూడి మేఘారెడ్డి,రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గార్లు,మంజూరైన ఉపకేంద్రాల వివరాలు,శ్రీరంగాపురం నాగరాల ఉప కేంద్రానికి.వనపర్తి మండలం తాడిపర్తి ఉప కేంద్రానికి.పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి ఉప కేంద్రానికివనపర్తి మండలం చిమనగుంటపల్లి, కాశీం నగర్, నాగవరం శ్రీనివాసపురం ఉప కేంద్రాలకు.వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు చేశారు.

## కలెక్టర్ కార్యాలయం పైన సోలార్ ప్లాంట్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 (నిజం చెపుతాం)వనపర్తి కలెక్టర్ కార్యాలయం పైన సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, శివసేన రెడ్డి ,ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

## డిప్యూటీ సీఎంకి సన్మానం..



**- మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఘనంగా సన్మానించిన మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్,పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు చేయడానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వారిని కలిసిన ఆనందంలో వారికి ఘనమైన స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించి, పూలో బొకే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా సతీష్ బాగున్నావా అంటూ ప్రలుకరించడం,అఖిలపక్ష ఐక్యవేదిక ఉందా అంటూ నవ్వుతూ పలకరించారు. మా అభిమాన అన్నలు మల్లు రవి, భట్టి విక్రమార్కలను ఒకే వేదికపై మళ్ళీ చూస్తూ సంతోషించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని,ఎంపీ మల్లు రవి ని, సన్మానించడం జరిగింది.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 09 (నిజం చెపుతాం)కొత్తవారి కదలికలపై పోలీసులకు సమాచారం అందించాలి. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం జిల్లా ఎస్పీ.సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. వనపర్తి జిల్లాలో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్ %ు% పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలు లను ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వేలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది.ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి



సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్స్టేషన్కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్మెన్లకు తెలపాలి.ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది.సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా వనపర్తి పోలీసు వాట్సాప్ నెంబర్ 6303923200 కు సమాచారం ఇవ్వాలి.

# సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలి..





**- తెల్లవారు జామునే పారిశుధ్య పనులు తనిఖీ చేసిన కమిషనర్ భావన ఐఏఎస్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) జనవరి 9:-పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా గురువారం తెల్లవారు జామునే.. తీవ్రమైన మంచులో కమిషనర్ భావన పర్యటించారు. నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలోని గాంధీ పార్కు, రైతు బజార్, సుబ్బయ్య హెూటల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకుంటున్నారా? అని ఆరా తీశారు. అపార్టుమెంట్ల నుంచి చెత్త సేకరణ గురించి ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు కూడా కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు సహకరించాలని, పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

## తల్పునూర్ లో 33/11కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం



రేవల్లి మండలం రిపోర్టర్ 09 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా రేవల్లి మండలం తల్పునూరు గ్రామము లో 33/11కేవీ సబ్ స్టేషన్ కు పూజలు చేసి ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పాల్గొన్న ముఖ్య నేతలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, ఉమ్మడి గోపాల్పేట మండల వైస్ ఎంపీపీ వెంకటేష్ , తల్పునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కళ్ళజోళ్ళు, బట్టలు, ఉపకార వేతనాలు పంపిణి..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 9 : - ...కాకినాడ లయన్స్ క్లబ్ హాలులో రెడ్ కాన్వెంట్ ట్రస్ట్ ద్వారా గురువారం ఎంపిక చేయబడిన 90 మంది పేదలకు ఉచితంగా కళ్ళజోళ్ళు, బట్టలు, ఇంటర్ చదువుతున్న సిహెచ్ రేష్మకు 15వేల ఉపకార వేతనాన్ని రెడ్ కాన్వెంట్ పూర్వ విదార్థిని, రిటైర్డ్ ఎస్బిఐ చీఫ్ అసోసియేట్ టి వెంకటలక్ష్మి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అద్యక్షులు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ ట్రస్ట్ ద్వారా 1500 వుంది పేదలకు కళ్ళజోళ్ళు, 28 మంది విద్యార్థులకు 6 లక్షల రూపాయలు ఉపకార వేతనాలు, అనేక మందికి వైద్య సహాయం అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు రెడ్ కాన్వెంట్ పూర్వవిద్యార్థులు అందరం కలిసి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణ్, రెడ్నం రమణమూర్తి, పి దేవిక, పి ప్రభాకర్, పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయులు శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు -తొగరు మూర్తి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం )జనవరి 9చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జి..నిజం న్యూస్..రామచంద్రపురం పట్టణంలోని శ్రీకృతివెంటి పేర్రాజు పంతులు జయంతి వేడుకలను యోగ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తొగరుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పేర్రాజు పంతులు వారి విగ్రహానికి యోగ వాకర్స్ పెద్దలు గొల్లపల్లి కృష్ణ పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆయన త్యాగాలను,ఆశయాలను ప్రతి ఒక్కరు అలవరుచు కోవాలని పిలుపునిచ్చారు.అనంతరం జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి తొగరు మూర్తి మాట్లాడుతూ పేదరికం చదువుకి అడ్డు రాకూడదని 1906 వ సంవత్సరంలో తన కష్టార్జితంతో, మేధస్సుతో సంపాదించిన 99 ఎకరాల భూమిని, రామచంద్రపురం పట్టణంలో విశాలమైన కళాశాలను నిర్మించి విద్యావ్యక్తికి, క్రీడల అభివృద్ధికి దానంగా ఇచ్చారు.99 ఎకరాల భూమిలో వచ్చే ఆదాయంతో ఉద్యానవన కళాశాల,పశుసంవర్ధక కళాశాల, వ్యవసాయ కళాశాలలు పేర్రాజు పంతులు వారి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం వారు నిర్మించి మహాదాతగా మానవులలో మహానీయుడిగా, పేర్రాజు పంతులు నిలిచారని తొగరు మూర్తి కొనియాడారు..పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో వారి కళాశాలలో చదువుకున్న డాక్టర్ చెలికాని స్టాలిన్,డాక్టర్



రామారావు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తూ డాక్టర్ గా సమాజ సేవ చేస్తున్నారు.స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు,మోడరన్ కళాశాలల వ్యవస్థాపకులు డాక్టర్ లయన్ జి వి రావు,ఆర్టోస్ సాఫ్ట్ డ్రింక్స్ కంపెనీ అధినేత అడ్డూరి జగన్నాథరాజు వర్మ,మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బి.వి పట్టాభిరామ్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి వంటి విశిష్టమైన వ్యక్తులు పేర్రాజు పంతులు వారి కళాశాలలో చదువుకున్న వారేనని తెలిపారు.బ్రిటిష్ కాలంలోనే స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన దాత పేర్రాజు పంతులని తెలిపారు.వారి త్యాగాలను, స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను నెరవేరుస్తూ సమాజంలో ఉన్నత లక్ష్యాల వైపుకు చేరుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు తొగరు మూర్తి పిలుపునిచ్చారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పెంటపాటి అన్నవరం,అంకం శ్రీనివాస్,పామర్తి మధు,బలుసు శ్రీనివాస్ చౌదరి,శాఖా వీరన్న,వీరా శ్రీను,కూ%శీ%డ్రపు శ్రీనివాస్,పరసవేది బాబ్జి,మహమ్మద్ ఉన్నిసా బేగం, మహమ్మద్ షరీఫ్,అన్నంనీడి మల్లేశ్వరరావు,గుబ్బల శ్రీనివాస్, వర్ధినిడి సత్తప్ప నాయుడు, సాయిరాం,శీలం గోవిందు, చలపతి, ఎండోమెంట్స్ రవి, యోగా గురువులు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం)పిట్టలవానిపాలెం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, కంప్యూటర్ రూమ్ ప్రారంభించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మీరు ఎంచుకున్న రంగాల్లో అభివృద్ధి సాధించాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఈ కార్యక్రమంలో పాల్గొనటం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు

# మోడరర్ ప్రైమరీ సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జనవరి 9చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణం ముచిమిల్లిలో ఉన్న మోడరన్ ఎబిసి ప్రైమరీ స్కూల్ నందు సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాల లో భాగంగా, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు . ప్రతి సంవత్సరం ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ....



చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమైన విషయమని అన్నారు. వినూత్న కార్యక్రమాల ద్వారా పట్టణలో మోడరన్ సంక్రాంతి శోభను ముందే తీసుకురావటం సంతోష దాయకమన్నారు. ఈ సందర్భంగా మంత్రి విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేసారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... సంక్రాంతి అంటే తెలుగు వారందరి పండుగని పేర్కొన్నారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతి నింపాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు మోడరన్ ప్రైమరీ స్కూల్ స్టాఫ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మండలంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను కళ్యాణమండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

## - నాయకులు కార్యకర్తలు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి:09 తూర్పుగోదావరిజిల్లాఅనపర్తినియోజకవర్గంబిక్కవోలుమండలంలోఇల్లపల్లిగ్రామంలో43లక్షలరూపాయలతోనిర్మించినమూడుసీసీరోడ్లను,పందలపాకలో34లక్షలరూపాయలతోనిర్మించినసీసీరోడ్లను,ఉల్లపల్లిలో34లక్షలరూపాయలతో నిర్మించిననాలుగు సీసీ రోడ్లులును

అదేగ్రామంలో48లక్షలరూపాయలతోనిర్మించినకళ్యాణమండపాన్నిఅనపర్తిశాసనసభ్యులునల్లమిల్లిరామకృష్ణారెడ్డిచేతలమీదుగా ప్రారంభించారు ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ కూటమి సర్కార్ కొలువుతీరినతర్వాతప్రధానసమస్యలైనటువంటి కెనాల్ రోడ్డు మరమ్మత్తులుచేయించడం జరిగిందని అలాగే పలు గ్రామాల్లో సిసి రోడ్లు

వేయిస్తున్నామనిఇదేవిధంగాతనమీదనమ్మకంతో గెలిపించుకున్న ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయించుకుంటూ

నియోజకవర్గాన్నిఅభివృద్ధిపథంలోనడిపిస్తామని తెలియజేశారు. అనంతరం బిక్కవోలు మండలం ఉల్లపల్లిలో పంచాయతీ వార్డ్



మెంబర్ సిద్దనాటి గోపి మరియు 20 మంది వైసిపి నాయకులు బిజెపి లోకి చేరుతున్న సందర్భంగా వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పనులకు ఆకర్షితులై ముఖ్యంగా సమర్థవంతమైన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నాయకత్వంలో నడవాలనే ఉద్దేశంతో బిజెపిలో చేరుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, బిక్కవోలు మండలం అధికారులు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ 2025 నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




(నిజం చెపుతాం )బాపట్ల 2025 నూతన సంవత్సరపు క్యాలెండర్ మరియు డైరీ ని బాపట్ల జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బాపట్ల రైల్వేస్టేషన్ ఎదురు ఉన్న బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలు నందు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆర్డీఓ గ్లోరియా,డి ఎం హెచ్ ఓ విజయమ్మ, తహసీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస్ రావు, విచ్చేశారు.లి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ... బాపట్ల పట్టణములో జిల్లా అభివృద్ధికి పాత్రికేయులు సానుకూల దృక్పథంతో తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తలుగా పాత్రికేయులు పనిచేయాలని అన్నారు. పత్రికలలో ప్రజా సమస్యలపై వచ్చిన ప్రతికూల వార్తలకు ప్రభుత్వం స్పందించి తీసుకున్న చర్యలపై వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రెస్ క్లబ్ కు అవసరమైన భూమిని కేటాయించడానికి త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలో పాత్రికేయుల పిల్లల కోసం పాఠశాలల్లో ఫీజు రాయితీ సౌకర్యాన్ని కల్పించామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాత్రికేయలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ....మెరుగైన సమాజ స్థాపనలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు.లిఈ కార్యక్రమం లో బాపట్ల టీడీపీ పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీను, బాపట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు, బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కో శాధికారి బుర్ర ఆంజనేయులు, బండ్రెడ్డి గోపి, పసుమర్తి చైతన్య బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు...

## - ఎస్పి తుషార్ డూడి

బాపట్ల(నిజం చెపుతాం)అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకుంటున్నాంలిజిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్లిముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా దేవాలయాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ోటుచేసుకోకుండా తీసుకోవలసిన ముందస్తు భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ గురువారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ముక్కోటి ఏకాదశి పండుగ పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శుక్రవారం వేకువ జాము నుండే దేవాలయాల వద్ద, పరిసర ప్రాంతాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. భక్తులు తాకిడి అధికంగా ఉన్న దేవాలయాల వద్ద బ్యారికేడింగ్ ఏర్పాటు చేసుకొవాలన్నారు. భక్తులు తప్పని సరిగా క్యూ లైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా నిఘా ఉంచాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించాలని పోలీస్ అధికారులను ఎస్పీ



ఆదేశించారు.భక్తి శ్రద్ధలతో దేవాలయాలకు వచ్చు భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఒకరికొకరు తోపులాడుకోకుండా క్యూ పద్ధతి పాటిస్తూ దైవ దర్శనం చేసుకోవాలని తెలిపారు. సహజంగా దేవాలయాలకు వచ్చే మహిళలు బంగారు ఆభరణాలు ధరించి వస్తుంటారని వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవాలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పరిసరాలలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.

# పందలపాక గ్రామంలో అగ్ని ప్రమాదం

## - సంచల గోడౌన్ దగ్నం

నిజం న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి జనవరి 9 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం పందలపాక గ్రామంలో సార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించి గోనుసంచుల గోడౌన్ దగ్నం అయినది. గ్రామస్తులు ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు, సుమారు అయిదు లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు అంచినా వేశారు విషయం తెలుసుకున్న అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉటావుటీనా సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు



# బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పాలు, రొట్టె పంపిణీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జనవరి 9..నిజం చెపుతాం న్యూస్..పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో బాలింతలకు ,గర్భిణీ స్త్రీలకు పాలు, రొట్టె పంపిణీ చేసారు. ప్రతి నెల 9వ తారీఖున ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ వివేకానంద స్కూల్లో ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)జనవరి 9..నిజం న్యూస్.. రామచంద్రపురం శ్రీ వివేకానంద స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ రీతిలో అందరిని ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ బి. ఎ. ఎస్.సరోజినీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. హెచ్ శైలుష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కోలాహలంగా, పండుగ వాతావరణంలో జరిగింది.ప్రీ ప్రైమరీ పిల్లలకు భోగి పళ్ళు పోయడం, పిల్లల సాంప్రదాయ నృత్య ప్రదర్శన, గోదాదేవి, హరిదాసుల వేషధారణ, బొమ్మల కొలువు, గొబ్బెమ్మలు వేయటం, గాలిపటాలు ఎగరవేయుట, పల్లెతనం ఉట్టిపడేటట్టు ఏర్పాటు చేసిన ఇల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులుకు ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా సరోజినీ, శైలుష మాట్లాడుతూ..భోగి, సంక్రాంతి,కనుమ, ముక్కనుమ పండుగల ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించారు.తొలకరి ధాన్యాలతో రైతులు, పిల్లలు, పెద్దలు, అందరూ ఆనందంగా జరుపుకునే పండగ సంక్రాంతి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో అడ్మిన్ నవీన్ తేజ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండపర్తిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు

**- గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి09 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామం గా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.గురువారం తాడువాయి మండలంలోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించరని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడం చాలా అదృష్టమని అన్నారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్కూల్ అంగన్వాడి భవనాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులలో డ్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు, డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడని త్వరలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించు కావాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ



వీరభద్రం, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల అభివృద్ధికే మధ్యాహ్న భోజన పథకం

**- పాలబిందెల మల్లయ్య ఉషోదయ అధ్యక్షులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9,( నిజం న్యూస్)మహబూబాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల యందుఉషోదయవాకర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించిన మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి పీ గణేష్ అధ్యక్షత వహించగా, ఉషోదయ వాకర్స్ అధ్యక్షుడు పాలబిందెల మల్లయ్య, అధ్యక్షులు బోనగిరి రవీంద్ర గుప్త, ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకం విద్యా ప్రమాణాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ స్టాఫ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం అభినందనీయం అన్నారు. పోషకాహారాన్ని అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, కళాశాల హాజరు శాతాన్ని పెంచడానికి తోడ్పడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. వాకర్స్ బొడ్డు పెల్లి ఉపేంద్ర%శీ%. జంగాల విజయ్ కుమార్, బొల్లం శ్రీనివాస్, సుంకర వెంకటేశ్వర్లు,కొడారి శ్రీనివాస్ ,తీగల రాజేందర్, బలాష్టి లక్ష్మణ్,బోడ్ల శ్రీనివాసరావుల ఆర్థిక సహకారంతో



అసోసియేషన్ తరపున రెండు క్వింటాల 25 కేజీల బియ్యాన్ని అందించారు. ఇంకా ఈ కార్యక్రమం వాకర్స్ బాధ్యులు కన్న అశోక్, సుంకర వెంకటేశ్వర్లు, తీగల రాజేందర్, ఏజి ఎం ఓ ఎస్.కె నహీం పాషా, మధ్యాహ్న భోజన నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో జిల్లా అగ్ర బాగాన ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ జి, మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 09, (నిజం న్యూస్)జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్, జి, మురళీధర్ పేర్కొన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులు,వైద్యాధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి నెలలో జరిగే ఆశా మీటింగ్ లకు ప్రోగ్రాం అధికారులు విధిగా హాజరై తమకు సంబంధించిన కార్యక్రమాల అమలుపై విశ్లేషించి, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీ పై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి నార్మల్ డెలివేరి వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఇచ్చే మందులనుఉపయోగించుకునేలా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం లో భాగంగా అందరినీ ఫాలోఅప్ చేసి మందులు వాడెలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యాధికారులు, టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి తెమడ పరీక్ష చేయించి ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే అటువంటి వ్యక్తులకు పూర్తి చికిత్సను అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశములో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల రావు ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, మంగమ్మ, నీలోహన, గీత, కే . వి.రాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9,( నిజ%శీ% న్యూస్).మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సహకార సంఘాల బలోపేతం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని, ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీ పర్పస్ కోపరేటివ్ సొసైటీ ల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మధ్య పరిశ్రమ, గీతా పరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, జన్ ఔషధం వేరు హౌస్, పాల శీతల కేంద్రాలు, బీసీ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్ల, సొసైటీల ద్వారా జరిగే పథకాల అమలు తోపాటు మరింత వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ సంఘాలను చైతన్య పరుస్తుందని అన్నారు, జిల్లాలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు, సహకార సంఘాల అభివృద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీ వేసి సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, సంబంధిత శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే సొసైటీలు కార్యక్రమాలను విస్తృతపరిచి సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి,డిసిడిసి కన్వీనర్, డిసిఓ ఎన్.వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, జడ్పీ సీఈవో పురుషోత్తం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ



అధికారి నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్, డిసిబిబి రజిత, విజయ డైరీ ప్రతినిధి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభిప్రాయానికి పోలీసులు విలువ ఇస్తాం..

**- ఏటూరు నాగారం ఏఎస్పీ.**

ఏటూరునాగారం జనవరి09 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది. అనే పోస్టర్ ను ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు. డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా. తెలంగాణ పోలీస్. సేవలపై. ప్రజల అభిప్రాయం. సేకరణ. పోస్టర్ ను ఏఎస్పీ



ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం. క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు. తమ తమ అభిప్రాయాలను. క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు.ప్రజా సమస్యలే పరిష్కారం ధ్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏటూరు నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, వాజేడు మండలం పేరూరు ఎస్సై ఎస్ఐ గుర్రం.కృష్ణ ప్రసాద్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్.రాజకుమార్ వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు స్వర్గీయ ఫాతిమా షేక్ 194వ జన్మదిన వేడుకలు.



**- జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, మొహమ్మద్ ఖలీల్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9,( నిజం న్యూస్)మానుకోట జిల్లా లోని కాంగ్రెస్ ఆఫీస్ (డిసిసి) నందు డీసీసీ అధ్యక్షులు జె భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యేభూక్యా మురళీనాయక్ గార్ల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ సమక్షంలో భారత దేశ తొలిముస్లింఉపాధ్యాయురాలు స్వర్గీయ ఫాతిమా షేక్ 194 వ జన్మదిన వేడుకల కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతు, ఫాతిమా షేక్ బాలికల విద్య కోసం చేసిన విశేష కృషిని కొనియాడుతూ ఫాతిమా షేక్ జ్యోతి బా ఫూలే, సావిత్రి బా పూలే గార్లతో కలిసి బడుగు బలహీన వర్గాల మహిళ ల విద్య ఉన్నతి కోసం పాటు పడ్డారు.మహారాష్ట్ర లోని పూణే నందు అనేక పాఠ శాలలు స్థాపించిన సంఘ సంస్కర్త అని కొని యాడారు .ఈ కార్యక్రమం నందు ఎండీ జాకిర్ హుస్సేన్, ఎండీ నజీర్, బాబు, ఖాజా నాసర్, జావీద్,నదీమ్ ఖాన్, జియా, ఆసిఫ్, పాషా, ఖాజా,మహముద్, సిరిపురం వీరన్న, గిరిధర్ గుప్తా, ఫయాజ్ ముస్లిం సోదరులు, మేధావులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షునిగా సయ్యద్ రహీం పటేల్ నియామకం

**- సయ్యద్ రహీం పటేల్ తెలంగాణ హైకోర్టు లో సివిల్ సీనియర్ న్యాయవాది.**

**- మహబూబాబాద్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ కేసులు టేక్ అప్ చేస్తున్నామని సయ్యద్ రహీం పటేల్ అన్నారు.**

**- మానవ హక్కుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న లాయర్ ని సంప్రదించవచ్చు.**

**- తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ గా రావూరి రామచంద్రయ్యను నియమించామని రహీం పటేల్ తెలిపారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9,( నిజం న్యూస్).తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్



అధ్యక్షునిగా హైకోర్టు సీనియర్ సివిల్ న్యాయవాది సయ్యద్ రహీం పటేల్ ను, వైస్ ప్రెసిడెంట్ గా రావూరి రామచంద్రయ్యను నియమించిన ఉమెన్ రైట్స్ అండ్ ఉమెన్ సేఫ్టీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం కు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ కేసులు తీసుకుంటున్నామని, ఇలాంటి విషయాలలో ఎవరికైనా అన్యాయం జరిగితే తమను సంప్రదించితే వారికి తమ వంతు సహాయం చేస్తామని అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ రహీం పటేల్, రావూరి రామచంద్రయ్య "నిజం" ప్రతినిధికి తెలిపారు.

## మోడల్ స్కూల్ కు కిచెన్ సామాగ్రి అందచేసిన మాజీ చెన్నారావు పేట్ సొసైటీ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి



చెన్నారావుపేట్ రిపోర్టర్ జనవరి 9(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ సంబంధించిన గర్ల్స్ హాస్టల్ కి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు క్రీస్తుశేషులు తొగరు విజయ గోవర్ధన్ రెడ్డి పేర్ల మీద మాజీ చెన్నరావు పేట్ సొసైటీ వైస్ చైర్మన్ తొగరు చెన్నా రెడ్డి కిచెన్ సామాగ్రి( గ్యాస్ స్టవ్ మరియు మిక్సీ) అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ మెట్పల్లి జ్యోతి, కే.స్రవంతి, ఏఎన్ఎం రోజా, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుర్రి మోహన్, వంగపండ్ల చిన్న రాజు,మండల భాస్కర్, మేడి సుధాకర్, మిల్కూరి అశోక్ రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, భేతి రజాకర్ పాల్గొన్నారు.

# మృతుడు సర్వర్ పాషా పార్థివాదేహానికి శ్రాద్ధంజలి ఘటించిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి






చెన్నారావుపేట రిపోర్టర్ జనవరి 9(నిజం చెపుతాము )మండలంలోని ఝల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ పాషా గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతు నిన్న హైదరాబాద్ లో మృతి చెందగా తన సొంత గ్రామమైన జల్లి స్వగ్రామానికి తీసుకువచ్చిన తర్వాత విషయం తెలుసుకున్న కెతీడి వీరారెడ్డి మృతిదేహానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ నాయకులు అంబాల రవి,యాకుబ్ పాషా,రవీందర్,సురేష్,బస రవి,జక్క వెంకన్న,మెండె విజేందర్,జక్క రవి,అంబాల రంజిత్ కూమార్,మహ్మద్ ఆసిఫ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఉద్యమించాల్సిన బాధ్యత మాదిగ విద్యార్థులదే

## - ఎం ఆర్ పి ఎస్ మరిపెడ మండలం వైస్ ప్రెసిడెంట్ తప్పెట్ల సురేష్



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 09 నిజం న్యూస్ భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉప కులాలను మోసం చేస్తున్నాడని, ఆ మోసకారి రేవంత్ ప్రభుత్వం పై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగ విద్యార్థులు యుద్ధ సైనికులై ఉద్యమించాలని మరిపెడ మండలం ఉపాధ్యక్షుడు తప్పెట్ల సురేష్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే టీచర్ ఉద్యోగ నియామకాల్లో మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయాయని మరల గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ మరియు హాస్టల్స్ వార్డెన్ తదితర ఇతర ఉద్యోగ నియామకాల పరీక్షలు నిర్వహిస్తూ ఎస్సి కోటాలో ఉన్న ఉద్యోగాలను మాదిగలకు దక్కకుండా మాలలకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం పై మాదిగ విద్యార్థులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని మన ఉద్యోగాల కోసం హక్కుల కోసం భవిష్యత్తు కోసం యుద్ధ సైనికులుగా మారి వర్గీకరణను అమలు చేయించుకోవాలని కోరారు.ఎస్సీ వర్గీకరణను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ తీసుకునే ఉద్యమ కార్యాచరణకి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు..

# గ్రామపంచాయతీ మరియు హైస్కూల్ ను తనిఖీ చేసిన డి.పి.ఓ



మహాదేవపూర్ (భూపాలపల్లి) జనవరి 09 (నిజం చెపుతాం)మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు సందర్శించి పూర్తి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామం లో పారిశుద్ధ్యం విషయములో గ్రామపంచాయతీ కార్యదర్శి కి, సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. మరియు సూరారం గ్రామంలోని జడ్పీఎస్-ఎస్ పాఠశాల ను సందర్శించి, విద్యార్థిని విద్యార్థులకు మరియు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా, వారి విద్యా బోధనకు సంబందించి, సలహాలు తగు సూచనలు, విద్యపై అవగాహన కల్పించి, రాబోయే బోర్డు పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి, మరియు జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు మరియు కారోబార్ వంగల రాజమౌళి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె



అన్నపురెడ్డిపల్లి,జనవరి-09,(నిజం చెపుతాం) సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అనుపరెడ్డిపల్లి మండలంలో 2 కోట్ల 90 లక్షలు నిధులతో అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన30 లక్షలతో కే జి బి వి పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనుల ప్రారంభోత్సవంలి 5 లక్షలతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద %జజ% రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన మండలంలో పలువురికి మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం





ఏటూరునాగారం(ములుగు) జనవరి 09 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు గారి అధ్యక్షతన టీఎన్జీవో భవన్ ములుగులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు ఈ క్రింది అంశాల మీద తీర్మానించడం జరిగింది.

1). ప్రిపరేషన్ ఆఫ్ క్యాలెండర్ మరియు డైరీ-2025
2). యూనియన్ సభ్యత్వ నమోదు
3). హౌసింగ్ సొసైటీ ఏర్పాటు
4). యూనియన్ లో ఖాళీ అయిన పోస్టుల భర్తీ .

ఈ సమావేశంలో అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ యూనియన్ సభ్యులు అందరూ సమిష్టిగా కృషిచేసి యూనియన్ మరింత ముందుకు తీసుకెళ్లాలని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యల్ని కేంద్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ఈ విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, అన్ని శాఖల ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఘనంగా తెప్పోత్సవం వేడుక





భద్రాచలం జనవరి 9 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాలలో భాగంగా గురువారం సాయంకాల సంధ్య సమయాన భద్రాచల పవిత్ర పావన గోదావరి నది తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జల విహారం వేడుక కనుల పండుగగా, కమనీయంగా,నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు దశ ఇచ్చారు. మరోవైపు బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురి చేసింది. గోదావరి తీరాన కూర్చుని కనులారా ఈ వేడుక తిలకించిన భక్త జన హృదయాలు ఆనందంతో నిండిపోయాయి. శ్రీరామ... జయరామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వారాలు మిన్నంటాయి. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి. భద్రాచల శ్రీ సీతారామచంద్ర వారి తెప్పోత్సవం వేడుకలో... తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్, భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, రామాలయం ఈవో రమాదేవి, ఆర్టీవో దామోదర్ రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, రామాలయం వేదం పండితులు,, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాముడు దర్శన భాగ్యం సామాన్య ప్రజలకా.లేక వీఐపీలకెనా,రావులపల్లి రాంప్రసాద్...




భద్రాచలం జనవరి 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం లో రాముడి భక్తులకు స్థానికంగా ఉండే భక్తుల కంటే వివిఐపి లకు వీఐపీలకే అధికార యంత్రాంగం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని. సామాన్య భక్తులకు. స్థానికంగా భద్రాచలంలో నివాసం ఉండే భక్తులకు శ్రీ రాముడి దర్శనం భాగ్యం కల్పించే పరిస్థితి కనపడటంలేదనిబిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు.అనేక ఏళ్లుగా భద్రాచలంలో అనేక ఉత్సవాలు జరిగాయని ఎటువంటి ఉత్సవాల్లో లేని అతి ఉత్సాహం అధికార యంత్రాంగంలో కనబడుతుందని. భద్రాచలం పట్టణంలో స్థానికంగా నివాసం ఉండే ప్రజలను కూడా గుడి వైపు వెళ్లే విధంగా వీలు లేకుండా అడుగడుగున బారి గేట్లు పెట్టి నిర్బంధానికి గురి చేస్తున్నారని ప్రజా ప్రతినిధుల సిఫారసు లెటర్స్ ఇచ్చి ప్రజా ప్రతినిధులు వచ్చిన రాకపోయినా వారి పేర్లమీద వారిపాసులు తీసుకుని సామాన్య భక్తుల కంటే ముందుగా వారి అనుచర యంత్రాంగం పాసులు ఉపయోగించుకుంటుందని విమర్శించారు.స్థానికంగా ఉన్న రెవెన్యూ యంత్రాంగం కూడా ప్రజా ప్రతినిధుల సిఫార్సు లెటర్లు తీసుకొని అట్టి ప్రజా ప్రతినిధులు వస్తున్నారా లేదా తెలుసుకొని పాసులు మంజూరు చేయాలని అన్నారు. వీఐపీలు వివిఐపీల వారికి అధికార యంత్రాంగ%శీ% ఇస్తున్న ఫోటో కాల్ వల్ల స్థానిక ప్రజలకు దర్శన భాగ్యం కలగటంలేదని దైవ దర్శనం ముందు అందరూ సమానమని సంకేతాన్ని అధికార యంత్రాంగం గుర్తించుకోవాలని అన్నారు.

# భక్తులు వద్ద ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేయొద్దు...

## - మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య




భద్రాచలం జనవరి 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణాలకు ముప్పు తప్పే అవకాశం ఉంటుందని తప్పకుండా అందరూ హెల్మెట్ ధరించి, భారీ వాహనాలు నడిపేటివారు సీటు బెల్టు ధరించి ప్రయాణాలు సాగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు సూచనలు పాటిస్తూప్రయాణాలుకొనసాగించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ.దక్షిణ అయోధ్యగాపేరు పొందినటువంటి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు గుడి అడ్రస్సు, పర్ణశాల వెళ్ళు వారికి, పాపికొండలు వెళ్ళు వారికి, భద్రాచలం పరిధిలోగల చార్జీల వివరాలు తెలియజేస్తూ, రేట్ల పట్టిక విడుదల చేయడం జరిగినది ఈ క్రమంలో అధిక ధరలు వసూలు చేయరాదని ఆటో డ్రైవర్లకు, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘ వెంకట పుల్లయ్య సూచనలు చేశారు.రవాణా శాఖ 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా యూనిట్ ఆఫీస్ భద్రాచలంలో లైసెన్సుల కోసం, వాహన రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చినవారికి అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు వినియోగించాలని భద్రత నిబంధనలు పాటించాలని, కారు ఓనర్లకు, టు వీలర్ యజమానులకు ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు.

# జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



## - సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్

తల్లాడ జనవరి 9 (నిజం చెప్తాం) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం లో జిల్లా సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ శంకుస్థాపనకు నవధాన్యాలతో శంకుస్థాపన చేసినటువంటి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానందు అదేవిధంగా ఈ యొక్క విగ్రహ శంకుస్థాపనకు మండల నాయకులు మండల అధికారులు మరియు బిల్లుపాడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కంపూడి కిషోర్ సామినేని రామప్పరావు దీవెన కృష్ణయ్య మరియు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొనడం జరిగినది యొక్క శంకుస్థాపన కార్యక్రమము చాలా విజయవంతంగా జరిగినందుకు బిల్లిపాడు ప్రజలు చాలా సంతోషపడినారు

# ఏసీబీకి చిక్కిన మైనార్టీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

## - ఇల్లెందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ దాడులు.
## - రెండు వేలు లంచం తీసుకున్న ప్రిన్సిపాల్, అటెండర్ అరెస్ట్.



భద్రాచలం జనవరి 09 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇల్లందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. రూ. 2 వేలు లంచం తీసుకుంటూ ఉండగా మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణ ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అదే పాఠశాలలో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచర్ సంధ్యారాణి వద్ద రూ.2 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా ఏసీబి డియస్పి రమేష్ బృందం పట్టుకున్నారు. అవుట్ సోర్సింగ్ టీచర్ జీతం ఇవ్వాలంటే పదివేల రూపాయలు లంచం ఇవ్వాలని ప్రిన్సిపాల్ డిమాండ్ చేయడంతో, రూ. రెండు వేలకు ఒప్పుకోవడంతో ఏసీబి అధికారులను అవుట్ సోర్సింగ్ టీచర్ ఆశ్రయించారు. టీచర్ వద్ద రూ. రెండు వేలు తీసుకుంతండగ ఏసీబి అధికారులు ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణను అరెస్టు చేశారు.

# సౌత్ ఇండియాకు ఎంపికైన జెడ్పీ పాఠశాల టీఎల్ఎం

## - బయో సైన్స్ ఉపాధ్యాయుడు కె పరమయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాలకు చెందిన బయో సైన్స్ ఉపాధ్యాయుడు కె పరమయ్య ప్రదర్శించిన నమూనా సౌత్ ఇండియాకు ఎంపికైంది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే అనిరుద్ధి, జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయిల చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు. ఈ ప్రదర నకు 33జిల్లాల నుండి 48 నమూనాలు ప్రదర్శించగా.. పరమయ్య తయారు చేసిన టిఎల్ఎం నమూనా తృతీయ స్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా ప్రదర్శనకు ఎంపికైంది. సౌత్ ఇండియాకు ఎంపికైన టీఎల్ఎం నమూనాను తయారు చేసిన ఉపాధ్యాయుడు పరమయ్యను జిల్లా సైన ర్స్ అధికారి చలపతిరావు, కో ఆర్డినేటర్ సంపత్, మణుగూరు ఎంఈఓ స్వర్ణజ్యోతి, జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# మల్లేశ్వర స్వామి ఆలయంలో ఉండి చోరీ



అశ్వారావుపేట,జనవరి-09,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం పరిధిలోని మామిళ్ల వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి సమయం లో చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయం లోని గేటు తాళాలు ధ్వంసం చేసి హుండీని ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఆలయ పండితులు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆలయానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు

# బెండాలపాడు గ్రామంలో పర్యటించిన ఆదివాసి హక్కులు పోరాట సమితి తుడుం దెబ్బనాయకులు



## - మమ్మల్ని గుర్తించండి అంటున్న పర్యటక ప్రాంత గ్రామాల ఆదివాసీలు

- తెల్ల చొక్కాలు వేసుకొని హడావుడి చేస్తే తగిన బుద్ధి చెపుతాంచంద్రుగొండ,జనవరి-09,(నిజం చెపూతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగుండ మండలం బెండలపాడు గ్రామంలో పర్యటించిన తుడుం దెబ్బ నాయకులు,తంబళ్ల రవి మాట్లాడుతూ బెండలపాడు గ్రామంలో పరిధి కనకగిరి గుట్టలను పర్యాటక ప్రాంతంగా తెలంగాణ ప్రభుత్వం గుర్తించడం చాలా సంతోషం అని,కనకగిరి పర్యటక ప్రాంతం పరిధిలో ఇచ్చే ఉద్యోగాలు స్థానికులైనటువంటి ఆదివాసులకు మాత్రమే ఇవ్వాలని,ఈ విషయంలో కొంతమంది అధికారం,ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయుకులు అత్యుత్సాహం చూపిస్తున్నారు అని,కనీసం ఈ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకు జిల్లా స్థాయి అధికారులు..జిల్లా కలెక్టర్,ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఇలా గ్రామంలోకి ఎవరు వస్తున్నారో...పోతున్నారో కూడా తెలియడం లేదు అని వాపోయారు,ముందస్తు సమాచారం కూడా ఇవ్వడం లేదని,జిల్లా స్థాయి అధికారులు వచ్చె ముందుగ సమాచారం గ్రామస్థులకు అందజేస్తే గ్రామల్లో నేలకొన్న సమస్యలు అధికారులు దృష్టి కి తీసుకొని వెల్తం అని,ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనేతరులు అతి ప్రదర్శన చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదూ అని తీవ్ర%శీ% గా హెచ్చరించారు ...అధికారులకు ఈ పర్యాటక ప్రాంతం కనకగిరి గుట్టలు,బాంబోక్లస్టర్,ధట్ట మైన అటవి ప్రాంతంలో ఆదివాసీల ఆరాధ్య ధైవం అయిన వీరభద్రస్వామి స్వామి చరిత్ర ఆదివాసిలకి తెలుసు అని...రాజకీయ పార్టీలు ముసుగులో తెల్లచొక్కలతో మీరూ వివరణ ఇవ్వవలసిన అవసరం లేదూ ధానికి సమగ్రమైన చారిత్రక నేపథ్యం తెలిసిన ఆదివాసీ బిడ్డలు ఉన్నారు అని,ఏజెన్సీ ప్రాంతంలో మా ఆదివాసీ బిడ్డల హక్కులకు,వాక్ స్వాతంత్ర్యంకి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని తుడుం దెబ్బ నాయకులు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుమ్మల చెరువులో బోటింగ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని తుమ్మల చెరువులో గురువారం నాడు బోటింగ్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై బోటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తుమ్మల చెరువు అనేది సుమారు1500 ఎకరాల విస్తీర్ణం కలిగి కాకతీయుల కాలంలో నిర్మించబడినదని తెలిపారు. ఈ చెరువు వల్ల కొన్ని వేల ఎకరాల పంటపొలాలకు సాగునీరు అందుతుందని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పర్యాటక కేంద్రం అభివృద్ధికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ నిధుల రూపంలో 10 లక్షల రూపాయల మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. డ్వాక్రా మహిళ సంఘాలకు ఈ కేంద్రం నిర్వహణ బాధ్యత అప్పగించడం ద్వారా వారు మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



సూచించారు. పినపాక నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని, ఐటీసీ, సింగరేణి, బారాజల కర్మాగారం, బీటీపీఎస్ వంటి ప్రముఖ పరిశ్రమలు ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నాయని అన్నారు. ఈ పర్యాటక కేంద్రం సెలవు దినాలు మరియు పండుగ వేళల్లో ప్రజలు తమ



కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి సేద తీర్చుకోవడానికి ఉత్తమమైన కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు తదితరులు హాజరయ్యారు.

# 70 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శంకుస్థాపన

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సింగరేణి సి ఎస్ ఆర్ నిధులతో నిర్వహించిన పలు అభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (గవర్నమెంట్ కంపెనీ) మణుగూరు ఏరియా సౌజన్యంతో మణుగూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గ్రాంట్: సి ఎస్ ఆర్ 2024-25 కింద, వివిధ అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయబడినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు 10 లక్షల అంచనా తో త్రాగునీరు ( ఆర్వో ప్లాంట్) నిర్మాణం మరియు 35 లక్షలు ఖర్చుతో స్టాఫ్ రూమ్ నిర్మాణం 25లక్షలు మేజర్ రిపేర్ పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "ప్రభుత్వం మరియు సింగరేణి



సౌజన్యంతో విద్యారంగం మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని ఈ పనులు ప్రాంతంలోని ప్రజలకు అమూల్యమైన సేవలు అందించేందుకు దోహదపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జీడిసి మణుగూరు భద్రయ్య ఏజిఎం వెంకటేశ్వర్లు, డీజిఎం



రమేష్ ఐటీడీఏ, డి ఈమధుకర్ ఏ ఈ ప్రసాద్ ప్రిన్సిపల్ సత్య ప్రకాష్ జిఎంపిటి ప్రిన్సిపాల్ శాంతి సుధా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సౌత్ ఇండియాకు ఎంపికైన జెడ్పీ పాఠశాల టీఎల్ఎం



## - బయో సైన్స్ ఉపాధ్యాయుడు కె పరమయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మహబూబ్నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో మణుగూరు జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాలకు చెందిన బయో సైన్స్ ఉపాధ్యాయుడు కె పరమయ్య ప్రదర్శించిన నమూనా సౌత్ ఇండియాకు ఎంపికైంది. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే అనిరుద్ధి, జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయిల చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు. ఈ ప్రదర నకు 33జిల్లాల నుండి 48 నమూనాలు ప్రదర్శించగా.. పరమయ్య తయారు చేసిన టిఎల్ఎం నమూనా తృతీయ స్థానంలో నిలిచి పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా ప్రదర్శనకు ఎంపికైంది. సౌత్ ఇండియాకు ఎంపికైన టీఎల్ఎం నమూనాను తయారు చేసిన ఉపాధ్యాయుడు పరమయ్యను జిల్లా సైన ర్స్ అధికారి చలపతిరావు, కో ఆర్డినేటర్ సంపత్, మణుగూరు ఎంఈఓ స్వర్ణజ్యోతి, జెడ్పి కో ఎడ్యుకేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగశ్రీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పర్యాటనలో భాగంగా అశ్వాపురం దోసపాటి రంగారావు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసి అశ్వాపురం మండలానికి చెందిన సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు 15,00000, లక్షల విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను 39మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మీ కుటుంబంలో అనారోగ్య పాలై మెరుగైన వైద్యం చేపించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య గకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ,యువజన నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫార్ములా-ఈ కేసు విచారణకు గాను ఏసీబీ ఆఫీస్‌కు కేటీఆర్

## - మద్దతుగా బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, జనవరీ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నాయకుడు రవి యాదవ్ మాట్లాడుతూ ఫార్ములా-ఈ కేసు విచారణకు గాను ఏసీబీ ఆఫీస్‌కు కేటీఆర్ బయలుదేరిన తరుణంలో... నందినగర్ నివాసానికి భారీగా చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ ఉపాధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నేత మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ... "కేటీఆర్ కి పార్టీ శ్రేణుల మద్దతు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఈ విచారణలో న్యాయం జరుగుతుందనే నమ్మకం మాకు ఉంది. నాయకత్వం ఎప్పుడూ పారదర్శకంగా



కొనసాగుతుందని బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ పూర్తి విశ్వాసం ఉంది," అని తెలిపారు.మరియు కేటీఆర్ కి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొనడం పార్టీ బలాన్ని మరియు నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తోందని రవి యాదవ్ అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానంటూ భారీ మోసం

శేరిలింగంపల్లి, జనవరీ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి టీ ఎన్ జి వో స్ కాలనీ కి చెందిన ఒక వ్యక్తి. 22 మంది వద్ద డబ్బులు వసూలు చేసిన ఘరానా కేటుగాళ్లు.. శేరిలింగంపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో పనిచేస్తున్నానంటూ మోసం.. ఒక్కొక్కరి దగ్గర నుంచి 50 వేలు చొప్పున వసూళ్లు.. డబుల్ బెడ్ రూమ్ కు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా నిరుపేదలే.. ఫిర్యాదు చేసిన పట్టించుకోని గచ్చిబౌలి పోలీసులు.. గచ్చిబౌలి టీఎన్జీవోస్ కాలనీకి చెందిన నాగరాజుగా గుర్తింపు.. దాదాపు 10 నుంచి 15 లక్షల రూపాయల వసూళు ... మోసపోయిన బాధితులు పలుమార్లు నాగరాజుకు




ఫోన్ చేయగా ఆఫీసులో ఉన్నాను కలెక్టర్ ఆఫీస్ లో ఉన్నాను అంటూ బకాయింపు.. ఏం చేయాలో తెలియని అయోమయంలో బాధితులు%౫

# కురుమ సంఘం భవన నిర్మాణ పనుల పరిశీలన

## - తాజా మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి..

మాడ్గుల జనవరి 09 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో కురుమ సంఘం భవన ప్రారంభ నిర్మాణ పనులను తాజా మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి గురువారం ఆ సంఘం నాయకులతో కలిసి పరిశీలించినట్లు కురుమ సంఘం నాయకులు తెలిపారు.జడ్పీ నిధులతో మంజూరైన నిధిలే కాకుండా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో భవన నిర్మాణం పూర్తయ్యేందుకు నిధులు మంజూరు చేయిస్తానని పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నందున త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.అదేవిధంగా ప్రభుత్వ కురుమ సంఘానికి మంజూరు చేసిన భవనాన్ని నిబంధనల ప్రకారం,నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్ కు సూచించినట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ తోట చంద్రయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గౌరవరం భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడుతల వెంకటయ్య గౌడ్,చందు నాయక్,రవి నాయక్, కాస నారయ్య, కాస వెంకటయ్య కురుమ, కాస పర్వతాలు, అల్లి ఈదమయ్య, కాసోజు విష్ణువర్ధనాచారి, విట్టల్ రెడ్డి, కాసా వెంకటయ్య,కాస శ్రీను, కురుమ సంఘం నాయకుడు, డీలర్ల సంఘం అధ్యక్షుడు కాస సత్యనారాయణ, కాస చంద్రయ్య,బిఆర్ఎస్ నాయకులు కాస నరసింహ, బన్నే యాదయ్య,కాస యాదయ్య,వీరితో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో రియాన్స్ పుట్టినరోజు వేడుకలు



బోనకల్. జనవరి 9. నిజం చెపుతాం: కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మేనల్లుడు లేళ్ల కార్తీక్ నిఖిత కుమారుడు వియాన్స్ పుట్టినరోజు సందర్భంగా ఎస్సీ బీసీ అంగన్వాడీ కేంద్రాలలో, రియాన్స్ నాయనమ్మ లేళ్ల మోనాకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలచే కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, గతంలోనే ఎస్సీ అంగనవాడి కేంద్రం నందు కిటికీ డోర్స్ మరమ్మత్తులు, పెయింటింగ్స్ వేపిస్తామని హామీ ఇచ్చిన మేరకు మరమ్మత్తులు పెయింటింగ్స్ వేయించడం జరిగినది. అంగన్వాడి కేంద్రం టీచర్,పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో కర్నాటి స్వాతి వారి, కుమార్తె కావ్య అంగన్వాడీ కేంద్రాల టీచర్స్,ఆయాలు , పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం



శేరిలింగంపల్లి,జనవరీ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.43.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు గౌరవ పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు . ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మత సమరస్యాలకు అతీతంగా ఉర్సు ఉత్సవాలు



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పెట్ ప్రేమ్ నగర్ జనవరి 09( నిజం చెపుతాం న్యూస్ )ముస్లిం సోదరులు ఔలియా అల్లాగా భావించే ప్రముఖ ప్రసిద్ధిగాంచిన " క్వాజా గరీబ్ నవాజ్" దర్గా ఉత్సవాలు హాఫీజ్ పెట్ ప్రేమ్ నగర్ లో ని ఘరీబ్ నవాజ్ చిల్ల వద్ద ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ దర్గా ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం దర్గా సజానషీన్ సయ్యద్ నవాజ్ అలీ ప్రత్యేక ప్రార్థనలు చేయించారు అందరూ కలిసిమెలిసి ఉండి ప్రశాంతమైన వాతావరణంలో ఉరుసు ఉత్సవాలు జరుపుకోవాలని మత సామ్రాస్యాలకు ప్రతీకాని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ బషీరుద్దీన్, షేక్ ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా, మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ పై అక్రమ కేసులకు సంబంధించి తెలంగాణ భవన్ లో తన సంఫీభావం




**- కార్పొరేటర్ ఇ.విజయ కుమార్ గౌడ్**

అంబర్పేట్: జనవరి09( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదరాబాద్ ని అన్ని రంగాలలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కేటీఆర్ పై తప్పుడు కేసులు నమోదు చేయడం చాలా బాధాకరమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్ పెట్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,లక్ష్మణ్, శివ,సమీర్,నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పది లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 09 ( నిజం న్యూస్)పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గతేడాది పది లో సాధించిన ఉత్తీర్ణత కంటే ఈ సారి మెరుగు పడాలన్నారు. గతేడాది ఉత్తీర్ణత శాతం పెంచడానికి నిర్వహించిన ప్రత్యేక తరగతులు, విధానాలను అమలు చేసి పదిలో వంద శాతం ఫలితాలు రాబట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని కాంప్లెక్స్ హెచ్ ఎం ల తో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు పై ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల వారీగా ఎస్. ఏ -1 ఫలితాలపై సమీక్షించారు. ఎస్ ఎ-1 ఫలితాలు ఆశాజనకంగా లేవని, ఇంకా మెరుగు పడాలని ఆయా పాఠశాలల హెచ్ ఎం లకు సూచించారు. గతేడాది వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలో అవలంభించిన విధి విధానాల గురించి చర్చించారు. ఈ సారి ముందస్తుగా తగిన ప్రణాళిక రూపొందించుకుని ఫలితాలలో జిల్లా రాంక్యు ను గతేడాది కంటే మెరుగైన స్థానంలో నిలిచేలా విద్యాధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె కోరారు. ముఖ్యంగా వెనక బడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా వ్యక్తిగత శ్రద్ధ చూపి వారిని ఆయా సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కేజీబీవీ లు, గురుకులాల్లో క్యాటగిరి వారీగా విద్యార్థుల జాబితాను రూపొందించి సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వెనుక బడిన సబ్జెక్టులలో ముందు ఉండేలా మెలకువలు నేర్పించాలని సూచించారు. పక్షం రోజుల తర్వాత మళ్ళీ సమీక్ష చేద్దామని, అంతలోపు విద్యార్థుల విద్యా నైపుణ్య సామర్థ్యాల పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డీ ఈ ఓ గోవింద రాజులు, మధ్యాహ్న భోజన నిర్వహణ సమన్వయకర్త యాదయ్య శెట్టి, సెక్టరియల్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 (నిజం చెబుతాం)తెలంగాణ భవన్లో బి ఆర్ ఎస్ సీనియర్ నేతలతో కలిసి ఏసీబీ విచారణను మాజీ మంత్రి హరీష్ రావు సమీక్షిస్తున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో తెలంగాణ భవన్లో ఉండి హరీష్ రావు మానిటరింగ్ చేస్తున్నారు. మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత తదితరులు ఉన్నారు.

# వైకుంఠ ఏకాదశి కి సర్వం సిద్ధం...





**- వైకుంఠనాధుని ఉత్తర ద్వారా దర్శనం...**
**- భారీ ఏర్పాట్లు...**

గండిపేట్, జనవరి 9 (నిజం చెపుతాం): వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని జియగూడ రంగనాథ్ స్వామి దేవాలయం లంగర్ హౌస్ సంఘం రామాలయం అందంగా ముస్తాబయ్యాయి. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 3 గంటల నుంచి వైకుంఠనాధుని ఉత్తర ద్వారా దర్శనం భక్తులకు ఆలయ కమిటీ వారు కల్పించారు. వైకుంఠనాధుని దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు జియగూడ రంగన్న స్వామి దేవాలయం నిర్వాహకులు ఎస్టీ చారి, శేషాచార్యులు, లంగర్ హౌస్ సంఘం రామాలయం లో ఉదయం 3 గంటల నుంచి వైకుంఠ ద్వారం నుంచి స్వామి వారి దర్శనం కొనసాగుతుందని మఠాధిపతి రాహుల్ దాస్ బాబా తెలిపారు. ఉత్సవాల కోసం భారీ ఏర్పాట్లు జరిగాయని నిర్వాహకులు తెలిపారు. స్వామివారి దర్శనం ఉదయం నుండి శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు అంతేకాకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీకేడ్లను ఏర్పాటు చేశారు భక్తులందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

**పోలీసు భారీ బందోబస్తు...**

వైకుంఠ ఏకాదశి పండుగ పురస్కరించుకుని సౌత్ అండ్ వెస్ట్ జోన్ పరిధిలోని పలు ఆలయాల వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డిసిపి చంద్రమోహన్ తెలిపారు. ముఖ్యంగా జియాగూడ రంగనాథ స్వామి దేవాలయం, లంగర్ హౌస్ సంఘం రామాలయం వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు డిసిపి తెలిపారు.



# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

శేరిలింగంపల్లి,జనవరీ 09 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల హుడా కాలనీ లో రూ.43.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీ సీ రోడ్ల నిర్మాణం పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మరియు గౌరవ పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,మరియు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు . ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ



కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి అడబిడ్డలకు పెళ్లి కనుక సంతోషాన్నిస్తుంది

**- జిల్లేడు చౌదరిగుడా మండల 63 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..**

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 9 పేదింటి ఆడబిడ్డ కూతురు పెళ్లి చేసి ప్రభుత్వం నుంచి పారితోషికం అందుకుంటే ఆ సంతోషం ఎంతో గొప్పగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లేడు చౌదరిగూడెం మండల పరిధిలోని 63 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద తల్లి బిడ్డ పెళ్లి చేసినప్పుడు ఎన్నో కష్టాలు పడి ఉంటుందని, వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఈ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో రకాలుగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ వస్తుందని, రానున్న కాలంలో ఆడపిల్లల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పెళ్లి కానుగల్ అందుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయానికి హాజరైన లబ్ధిదారులు మెలకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మహమ్మద్ ఇబ్రహీం, కొందరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లేడు చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఎజాస్ అలీ, సలీం, బాలరాజ్, గోపాల్, శివమౌళి, పాలమూరు యాదయ్య, పిట్ట రజిత, యాదగిరి గౌడ్, లింగం గౌడ్, భాస్కర్,



గోబ్రియానాయక్, బోయ రామచంద్రయ్య, జగన్మోహన్ రెడ్డి, జక్కని రవి, సురేందర్, వెంకట్ రాములు, అశోక్, తోపాటు లబ్ధిదారులు మండలవాసులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి..

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**
**- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి.**
**- పాఠశాలకు విజిట్ కు వచ్చే అధికారుల సంతకాలు రిజిస్టర్లో నమోదు చేసుకోవాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 09 ( నిజం న్యూస్)ప్రభుత్వ పాఠశాలలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలను చివరగా ఏ అధికారి విజిట్ చేశారని హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు. చివరగా ఎంపీడీఓ పాఠశాలను విజిట్ చేసినట్లు తెలుసుకున్న కలెక్టర్ విజిటర్ రిజిస్టర్ ను చూశారు. కానీ అందులో ఎంపీడీఓ విజిట్ చేసినట్లు సంతకం లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరైనా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాఠశాల విజిట్ కు వస్తే వారితో రిజిస్టర్ లో సంతకాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ టేస్ట్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్, స్టూడెంట్ ఫుడ్ కమిటీ రిజిస్టర్, స్టాక్ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం టేస్ట్ చేసిన తర్వాత భోజనం ఎలా ఉందో రిమార్క్ ను రిజిస్టర్ లో రాయాలన్నారు. గుడ్, యావరేజ్, నార్మల్ ఇలా మూడు రకాల అభిప్రాయాలను తప్పనిసరిగా రాస్తేనే మరుసటి రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటారని సూచించారు. మోను పట్టికను పరిశీలించారు. 6వ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చోవడం చూసి విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవా అని ప్రశ్నించారు. ఒక్కో తరగతిలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, తెలుగు, ఇంగ్లీష్ తరగతులను కంబైడ్ గా నిర్వహించడం వల్ల బెంచీలు సరిపోవడం లేదని హెచ్ ఎం కలెక్టర్ కు తెలిపారు. అయితే ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు ?.. ఎంత మంది గైర్హాజరు అయ్యారో బోర్డు మీద రాయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పై అ%శీ%తస్తులో గల ఓపెన్ హాల్ కు ఎందుకు తాళం వేశారని అడిగారు. ఓపెన్ హాల్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తనకు బిల్లు చెల్లించలేదని హాల్ కు తాళం వేసుకుని వెళ్లారని డీఈఓ గోవిందరాజులు కలెక్టర్ కు తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లు ఇచ్చినా.. ఇవ్వక పోయినా తాళం వేసుకుని వెళ్లరాదని, వెంటనే హాల్ ను తెరిపించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠశాల లో బియ్యం బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. బియ్యం, వంటకు వినియోగించే సరకులను నిల్వ ఉంచే గది ఎల్లపుడూ శుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. అలాగే రాగి జావ సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ నిల్వ ఉంచే గదిలో సెల్ఫ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత నెల బియ్యం స్టాక్ ఎప్పుడూ వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగది లోకి వెళ్ళిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు వండు తున్న అన్నం, పప్పు ను చూసి మెనూ ప్రకారం పప్పుతో పాటు కర్రీ కూడా వండాలని ఎందుకు వ%శీ%డ లేదని ఏజెన్సీ యువకులను నిలదీశారు. మెనూ ప్రకారమే బిల్లులు



తీసుకుంటున్నారని అలాంటప్పుడు మెనూ ప్రకారమే పెట్టాలని తేల్చి చెప్పారు. తమకు గత ఆరు నెలలుగా బిల్లులు రాలేదని వంట ఏజెన్సీ నిర్వాహకులు కలెక్టర్ కి తెలపడంతో సంతృప్తి చెందని ఆమె ఎన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ నడుపుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా 20 సంవత్సరాల నుంచి నడుపుతున్నట్లు ఏజెన్సీ నిర్వాహకురాలు చెప్పడంతో 6 నెలల బిల్లులు రాకపోతే మెనూ ప్రకారం భోజనం పెట్టరా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ పాటించని ఏజెన్సీ నిర్వాహకురాలికి మోమో జారీ చేయాలని డీఈఓ ను ఆదేశించారు. మొత్తం పాఠశాల విజిట్లకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించి, పూర్తిస్థాయిలో రిపోర్ట్ తనకు ఇవ్వాలని డీ ఈ ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీత, పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వహణ సమన్వయకర్త యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

# గాజులపాడ్ లో ఉచిత పశు వైద్యశిబిరం



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిది డిసెంబర్ 09 (నిజం చెపుతాం )కంగ్టి మండలం లోని గాజులపాడ్ లో గురువారం నాడు జిల్లా పశు ఘుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్దకశాఖ సహకారం తో ఉచిత పశు వైద్యశిభిరంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యులు డాక్టర్ ముస్తాక్. గోపాలమిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి పాల్గొని పశువులకు గర్భస్థపరీక్షలునిర్వహించీ అవసరం అయిన వాటికి తగిన మందులు అందజేయడం జరిగిందని గోపాల మిత్రసూపర్ వైజర్ తుక్కారెడ్డి అన్నారు. ఈ శిబిరంలో 12 పశువులకు గర్భస్థ పరీక్షలు. 20 పశువులకు సాధారణ చికిత్సలు. 2 పశువులకు ఘర్భాధారణ టీకాలు. 30 దూడలకు నట్టలనివారణ మందులు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు రాజేందర్. మోహిన్. అలీమ్. సుమంత్. గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు

# ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షునిగా మార్నేని ఫణిందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 (నిజం చెబుతాం)ఉప్పల్ భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షునిగా మార్నేని ఫణిందర్ కు అవకాశం దక్కినట్టుగా తెలుస్తుంది, గత ఐదు సంవత్సరముల నుండి డివిజన్ కమిటీని వేయకపోవడంతో ఈ సంవత్సరము కార్యకర్తలతో ఎన్నికల పద్ధతిలో డివిజన్ అధ్యక్షునికి దాదాపు ఎదుగురు పోటీ చేయగా అత్యధిక మెజార్టీతో మార్నేని ఫణిందర్ విజయం సాధించారని తెలుస్తుంది, సీనియర్ నాయకులు సైతం అండగా నిలబడి మార్నేని ఫణిందర్ కు అవకాశం ఇప్పించారని తెలుస్తుంది, ఉప్పల్లో భారతీయ జనతా పార్టీ డివిజన్ కమిటీ గత ఐదు సంవత్సరాలుగా పాత అధ్యక్షుడు ఇతర కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు కార్పొరేట్ ఎలక్షన్స్ ఎమ్మెల్యే ఎలక్షన్స్ ల లో పాల్గొని పార్టీకి ముందుకు నడిపించమన్నారు అందులో భాగంగా గతంలో జిల్లా, రాష్ట్ర, మజ్దూర్ విభాగంలో నాయకులుగా పనిచేసిన అనుభవం కార్యకర్తలు అందరిని కలుపుకుపోయే గుణం పూర్తిస్థాయిలో పనిచేసి బిజెపి రాష్ట్ర జిల్లా రాష్ట్ర నాయకుల మన్ననలు పొంది ఈ మధ్యనే జరిగిన ఎంపీ ఎలక్షన్లలో సైతం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి ఉప్పల్ నాయకుల సహాయంతో ఈటల రాజేందర్ కు అత్యధిక మెజారిటీతో గెలిపించిన మర్నేని ఫణిందర్ కు డివిజన్ అధ్యక్షుడిగా ఓటు వేసి గెలిపించారని కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన ముందుకు నడిపించే నాయకుడు కావాలనే ఉద్దేశంతో మార్నేని ఫణిందర్ ను డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు అన్నట్టుగా తెలుస్తుంది ఎట్టకేలకు భారతీయ జనతా పార్టీ ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షునిగా మారినేని ఫణిందర్ కు అవకాశం దక్కుతున్నదనేది నిజం,

# నిజం చెపుతాం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



కోదాడ, జనవరి 09(నిజం చెపుతాం) కోదాడ పట్టణంలో నిజం చెపుతాం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ పట్టణ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు దేగ శ్రీధర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, సీతారాం రెడ్డి, ధావల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోస్టర్ ఆవిష్కరణ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 (నిజం చెబుతాం)తెలంగాణ పోలీస్ సేవల పై ప్రజల అభిప్రాయం పోస్టర్ ను రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మల్కాజ్గిరి ఏసిపి కార్యాలయం లో ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి, ఉప్పల్ డిఐ రా వ ం లి ం గా రె డ్డి ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ముఖ్య ఉద్దేశం ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్లు, ట్రాఫిక్ ఈ చలాన్,పాస్ పోర్ట్ వెరిఫికేషన్, ఇతర అంశాలను స్కానర్ ద్వారా తెలుసుకోవచ్చని ఏసీపీ చక్రపాణి అన్నారు.ఇట్టి పోస్టర్ అన్ని పోలీస్ స్టేషన్ ఆవరణలో అందుబాటులో ఉంటాయని ప్రజల ఫీడ్ బ్యాక్ కూడా స్కానర్ ద్వారా తెలుపవచ్చును. ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఏసిపి కోరారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్ జనవరి 09(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలోనీ వి.ఎస్.ఆర్.గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సిఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం రోజున పాల్గొన్నారు.ఈ సందర్భంగా 23 లక్షల 47 వేల 5 వందల రూపాయల విలువ గల 69 సిఎంఆర్ఎఫ్ చెక్కులను,49 లక్షల రూపాయల విలువగల 49 కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నమని,గత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల రాష్ట్రంగా మాకు అప్పగించడం జరిగిందని,అయినప్పటికీ ఉన్న అప్పులను తీరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని,రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేయడం జరిగిందని,ఇంకా ఎవరికైనా రుణమాఫీ కానీ వారు ఉంటే వారికి రుణాలను మాఫీ చేస్తామని,ఇందిరమ్మ ఇండ్లను కూడా గ్రామ సభ నిర్వహించి అర్హులైన లబ్ధదారులకు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారునికి హెల్మెట్ ...తప్పనిసరి




**- తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్**

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 9 నిజం చెపుతాంప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించినప్పుడే తన ప్రాణం తో పాటు కుటుంబానికి రక్షకుడుగా నిలబడతారని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా గురువారం తుంగతుర్తి పోలీసులు ద్విచక్ర వాహనాలతో హెల్మెట్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నెల కార్యక్రమం దృష్ట్యా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ తో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి పోలీస్ సిబ్బంది రవి రమేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# చర్లపల్లి డివిజన్ లో ఘనంగా క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సెలబ్రేషన్ 2025

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమం"లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 9 (నిజం చెబుతాం)" చర్లపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ (సి.పి.ఎఫ్)" అధ్యక్షులు పాస్టర్ రెవ. బి.వి.పాల్ లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గ క్రిస్టయన్ సంఘాల కోఆర్డినేటర్ సద్గునరావు మహేష్ గౌడ్,పాస్టర్లు రెవ. జాన్ మాణిక్యాలరావు , జీ సామెల్ విద్యాసాగర్, స్టీవెన్ , జైపాల్ , నాగేశ్వరరావు,శేఖర్ , కిషోర్, సాధు సుందర్ సింగ్, డానియల్, సామెల్, సాల్మన్ రాజ్, రాజు పాస్టరమ్మలు, క్రైస్తవ నాయకులు, విశ్వాసులు, డివిజన్ నాయకులు అనిల్,లోక్నాథ్ పాల్గొన్నారు..... ఆధ్యాత్మికమైన వాక్యోపదేశాన్ని రెవ. డాక్టర్.మాదాస్ ఫిలిం పంచుకున్నారు

# వచ్చిందే టైం.. చేసిందే డ్యూటీ..

**- జాన్ పహాడ్ పల్లె దావకాన వైద్యురాలు పరిస్థితి..**
**- గత కొంతకాలంగా ఇదే పరిస్థితి అంటున్న స్థానికులు.**
**- 9 గంటలకు హాస్పిటల్ తీయాల్సిందే.. డాక్టర్ నాగిని**




పాలకవి డు జనవరి 9 నిజం చెపుతాం న్యూస్:గత ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో గ్రామాలలో పల్లె దవఖానాలను ఏర్పాటు చేశారు. కానీ అక్కడ వైద్యం అందించవలసిన ఎం.ఎల్.హెచ్.పి ఏర్పాటు చేశారు. ఎం ఎల్ హెచ్ పి మిగతా ఏఎన్ఎం సిబ్బంది అందుబాటులో ఉండి వైద్యం అందించాలి. కానీ దీని భిన్నంగా సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ పల్లె దావకాన లో ఏర్పడింది. ఉదయం 9 గంటలకు తీయాల్సిన ఆస్పటల్ 10 గంటల వరకు కూడా తాళం తీయని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ విధులు నిర్వహించవలసిన వైద్యురాలు ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల వరకు ఆ దావఖానలో ఉండి అక్కడికి వచ్చిన పేషెంట్లకు వారు ఆరోగ్య పరిస్థితి చూసి టెస్టులు చేసి మందులు ఇవ్వాలి. కానీ ఇక్కడ నిర్వహించే ఎం ఎల్ హెచ్ పి సరైన టైమ్ కు హాస్పిటల్ కి రాదని ఆమె తోపాటు సిబ్బంది ఎప్పుడు వచ్చి వెళ్తుంద్రు... ఎవరి తెలియదని వారు వచ్చిందే టైం ..చేసిందే డ్యూటీ అని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు అందుబాటులో ఉండారని భావించిన ప్రజలు ఈ హాస్పిటల్ మీద నమ్మకం లేకనే ప్రైవేటు హాస్పిటల్ లను ఆర్.ఎం.పి నమ్ముకొని డబ్బులు ఇచ్చి మరి వైద్యం చేసుకుంటున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా పర్యవేక్షణ లేకపోవడంతోనే పల్లె దావకానకు స్టాఫ్ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని స్థానిక ప్రజల నుంచి వినికిడి. అలాగే గ్రామాలలో కూడా వీళ్లు తిరిగి టెస్టులు చేయాల్సి ఉంటుందని కానీ అక్కడ మీరు బయటకు వెళ్లి సరిగా టెస్టు చేయడం లేదని ప్రజల ఇలా డ్యూటీ పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**విధులకు సక్రమంగా హాజరు కాని అధికారిపై చర్యలు తీసుకుంటాం.. నేరేడుచర్ల పి ఎస్ సి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నాగిని..**

పల్లె దావకానాలలో పనిచేసే వైద్యులు ఉదయం 9 గంటల వరకు హాస్పటల్ కి వెళ్లి అక్కడికి వచ్చే పేషెంట్లకు టెస్టు చేసి మందులు ఇవ్వాలి. ఒకవేళ బయటికి వెళ్ళవలసి వస్తే ఎక్కడికి వెళ్తున్నారో రిజిస్టర్ రాసి బయటకు వెళ్లాలి. కానీ ఇలా డ్యూటీకి నిర్లక్ష్యం వహించిన ఈ ఎం ఎల్ హెచ్ పి పై డ్యూటీ పై నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆ అధికారి పై చర్యలు తీసుకుంటాం..

# (2,520) కిలోల ఎండు గంజాయిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 9 (నిజం చెబుతాం)డి పి ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు వారి పర్యవేక్షణలో గురువారం మధ్యాహ్నం (09.01.2025) స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉప్పల్ సిబ్బందితో కలిసి ఉప్పల్ మల్లాపూర్ లో అక్రమంగా ఎండు గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఒక వ్యక్తి ని ఎస్ వి వి నగర్, మల్లాపూర్ లో పట్టుకున్నారు %ూ%1: మదన్ రామ్ %ూ/శీ%. శ్రీ దేవ్నాథ్ రామ్, %=/శీ%. ఎస్ వి వి నగర్, మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వద్ద నుంచి (2.520) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చెయ్యడం జరిగింది. తదుపరి నిందితుడిని విచారణ చేయగా అతను బీహార్ రాష్ట్రం నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు.

**కేసులో పాల్గొన్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ అధికారులు**

**1. బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్**
**2. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్**
**3. ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.**

# కార్మికుల న్యాయమైన హక్కులకు యాజమాన్యం సహకరించాలి

**- బీసీ నేత ధనుంజయ నాయుడు**




సూర్యాపేట జనవరి9 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా రూరల్ కేంద్రంలో హెచ్పీసీఎల్ ఆయిల్ ట్యాంకర్ కార్మికుల చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటించిన అనంతరం. బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ... ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉన్నప్పటికీ యాజమాన్య నిర్లక్ష్య వైఖరి వల్ల మూడు సంవత్సరాలు దాటినా ఇంతవరకు వేతన చేయకపోవడం శోచనీయమని, పెరుగుతున్ననిత్య జీవిత అవసర వస్తువుల ధరలు గమనంలో ఉంచుకొని తక్షణమే కార్మికులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్మికులకు జీవిత భద్రత లేకపోయినప్పటికీ నమ్ముకున్న వృత్తిలోనే జీవిస్తూ ఏఐటియుసి నాయకత్వాన పనిచేస్తూ... తమ న్యాయమైన కోర్కెల కొరకు గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నారని, ఎందుకు యాజమాన్య వారు కటిక వైఖరితో ఉన్నారని , వారు అడిగేది గొంతెమ్మకోరికలు కావని వారి కోరికలు సాధించుకునే వరకు వారి హక్కుల సాధన కొరకు ఏఐటియూసితోపాటు బీసీ హక్కుల సాధన సమితి కూడా అడ్డంగా ఉంటుందని ఆయన ప్రకటించారు. సమ్మెలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఏఐటియుసి ప్రాంతీయ సహాయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్కొమ్మరాజు వెంకట్, వల్లం కొండ హరిబాబు పరికె భరత్, హెచ్పిసిఎల్ అధ్యక్షుడు ఎండి బాబా కార్యదర్శి నాగరాజు రాచకొండ సాయి వెంకట్ నారాయణ రాములు ఉపేంద్ర ఉన్నారు

# కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు




కోదాడ, జనవరి 09(నిజం చెపుతాం)కోదాడ పట్టణంలో కత్రం చారిటబుల్ ట్రస్ట్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలో నిర్వహిస్తున్నారు.కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చందర్రావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కథనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి, శారీరక శక్తికి మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు గారు యూత్ అధ్యక్షుడు దేగ శ్రీధర్, మాజీ సర్పంచులు బాబు ,సత్తిబాబు , పార సీతయ్య, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు ముడియాల సత్యనారాయణరెడ్డి, బాబి తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరి ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

హుజూర్ నగర్ జనవరి 9 నిజం చెపుతాం న్యూస్ లింగగిరి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు గూడెపు నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి సతీమణి లీలావతి పదివేల విలువగల సౌండ్ సిస్టంను బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గాయం ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లల మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు .సౌండ్ సిస్టం దాత లీలావతి ని ఉపాధ్యాయులతో కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నజీమ అంజూమ్ ఇందిరాల జ్యోతి చందు తదితరులు పాల్గొన్నారు

